నవతెలంగాణ

వరంగల్

1

ఆదివారం నవంబర్ 24, 2024 www.navatelangana.com

గుణాత్మక విద్యతో విద్యార్థులను తీర్చిదిద్దాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్

నూతన కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-నర్సంపేట

గుణాత్మక విద్యతో విద్యార్థులను తీర్చిదిద్దాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కందకట్ల రమేష్ అన్నారు. పట్టణంలో టీఎస్ యూటీఎఫ్ 6వ మండల మహాసభ ఇ.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈమహా సభల పరిశీలకులుగా రమేష్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అంకిత భావంతో బోధనలు అందించి ప్రతిభావంతంగా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలను కల్పించడం బాధ్యతన్నారు. పెండింగ్‌లో ఉన్నటువంటి నిర్మాణపు పనులను భవనాలకు కలర్ , వాష్ రూమ్స్ నిర్మాణం విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన బల్లలు ఇతర ఫర్నిచర్స్ వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను, జీపీఎఫ్ లోన్లు, టీఎస్ జెల్ ఐసీ లోన్లను ఉపాధ్యాయులకు అందజేయాలన్నారు. డీఎస్సీ ద్వారా నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు టెక్నికల్ సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరించి వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు . తదుపరి 6వ మండల మహాసభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎండీ.రాయబోస్ జడ్పీహెచ్ఎస్ గురిజాల, ప్రధాన కార్యదర్శిగా పి.హర్షియా యుపీఎస్ ఏనుగల్లు, కోశాధికారిగా బి.అర్జున్‌సాగర్ జడ్పీహెచ్ఎస్ మహేశ్వరం, ఉపాధ్యక్షులుగా సామల ఇంద్రాణి ఎంపీపీఎస్ మహేశ్వరం, పి.కుమారస్వామి మహేశ్వరం, కార్యదర్శులుగా ఇ.చంద్రశేఖర్ జెడ్పీహెచ్ఎస్ గురిజాల, వి.రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభల పరిశీలకులు కందగట్ల రమేష్ నూతన కమిటీ చే ప్రమాణం చేయించారు. తదనంతరం నూతన, అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నర్సంపేట మండలంలోని ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటామని, సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందిస్తామన్నారు. ఈమహాసభలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దారిని ఆక్రమించి పంట వేసిన రైతు..!

చర్యలు తీసుకొని అధికారులు హద్దులు నిర్మించాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

లెంకాలపల్లి, ముచ్చింపుల శివారు బురకాలగడ్డకు వెళ్లే దారిని(రేవులకుంట చెరువు నుండి వెళ్లే దారి) ఆక్రమించి పంట వేసిన రైతు. దారి లేక ఇబ్బందులు పడుతున్న రైతులు. తాత ముత్తాతల కాలం నుండి నడిచిన ఎడ్ల బండి, ట్రాక్టర్ వెళ్లే ప్రభుత్వ దారిని అక్రమంగా రైతులు ఆక్రమించుకొని పంట వేసి ఆ దారివైపు వస్తున్న రైతులను దుర్భాషలాడుతూ ఎవరికి చెప్పకుంటారో ఏం చేసుకుంటారో చేసుకోండని మండల కేంద్రానికి చెందిన బూస దేవేందర్ (వేణు), తండ్రి మల్లయ్యలు తిట్టినట్టు అక్కడి రైతులు తెలిపారు. బూస దేవేందర్, బొడ్డుల రంగయ్య ఇద్దరి మధ్య ఉన్న మట్టి, కంకరతో నిర్మించిన దారిని ఇద్దరు రైతులు క్రమంగా ఆక్రమిస్తూ పూర్తిగా దారిని ఆక్రమించి అటువైపు వెళ్లే రైతులను ఇబ్బంది పెడుతూ బండ్లు, ట్రాక్టర్లు వెళ్లకుండా ఒడ్డు మాత్రమే ఉండే విధంగా పంట చేన్లు వేశారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, దారి హద్దులు నిర్మించాలని బుర్రకాలగడ్డ రైతులు అంటున్నారు.

ప్రభుత్వ పాఠశాలలు.. అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ..



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, అంగన్‌వాడీ సెంటర్లను శనివారం మండలాధికారులు శనివారం తనిఖీ చేశారు. మండలంలోని దీక్షకుంట, ముదిగొండ, సీతారాంపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాలను, గ్రామల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరును, పౌష్టికాహారంపై ఆరా తీసి రికార్డులను మండల ప్రత్యేక అధికారి అనురాధ పరిశీలించారు. అలాగే మండలంలోని గుండ్రపెల్లి , మడిపల్లి, పెద్దకూరుకోలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను తహసీల్దార్ రాజకుమార్ పరిశీలించి స్టాకు, మధ్యాహ్న భోజన అమలు తీరు, విద్యార్థుల హాజరుపై తనిఖీ చేశారు. అలాగే ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌తో పనపల్లి, గుండ్రపల్లి ముదిగొండ గ్రామాల్లోని పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన పౌష్టికాహారం, భోజనం అందించాలని నిర్వాహకులకు ఉపాధ్యాయులకు అధికారులు సూచించారు.

తుమ్మలపల్లి శ్రీనివాస్‌కు అల్లం స్వప్న పరామర్శ



నవతెలంగాణ-గీసుకొండ

గీసుకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ తండ్రి తుమ్మలపల్లి శంకర్‌రావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు, సామాజికవేత్త అల్లం బాలకిషోర్‌రెడ్డి సతీమణి అల్లం స్వప్న శనివారం ఎలుకుర్తి హవేలి గ్రామంలో తుమ్మలపల్లి శ్రీనివాస్‌ను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈకార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, మాదాసి రాంబాబు, బుడిగె శోభన్, కందికొండ రాజ్‌కుమార్, శ్యాంసుందర్, కాయిత అశోక్, వదల సురేష్ తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ అయేషా మస్రత్ ఖనం వర్ధన్నపేట మండలంలోని కట్రియాల డీసీ తండా బూత్‌లను పరిశీలించారు. ఓటర్ నమోదుకు ఈ శని ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 18 సంవత్సరాల నిండిన యువతీయువకులు తమయొక్క ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను వారి వారి పోలింగ్ బూత్ ఏరియాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తప్పనిసరి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారి ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ సంబంధిత బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినికి ఆహ్వాన పత్రిక అందజేత

అయ్యప్ప పడిపూజ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ భద్రకాళి సమీపంలో ఉన్న అయ్యప్ప దేవాలయములో డిసెంబర్ 11న బుధవారం ఉదయం జరిగే పడిపూజ కార్యక్రమానికి రావాల్సిందిగా అయ్యప్ప భక్త సేవాశ్రమ వ్యవస్థాపకులు టీఆర్ బాలసుబ్రమణ్యశర్మ, నిర్వాహకులు గణపతిశర్మలు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా మహా పడిపూజ పత్రిక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

భవిష్యత్తులో.. విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలి..



కలెక్టర్ డాక్టర్ సత్యశారద

మట్టెవాడ, గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలల తనిఖీ..

నవతెలంగాణ-వరంగల్

భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో విద్యార్థులు రాణించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదఅన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏవిధంగా అమలవుతున్నది అనే తీరు పైన వరంగల్ మండలంలోని మట్టేవాడ, గిర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మట్టేవాడ హైస్కూల్, గిర్మాజీపేట హైస్కూళ్లలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్స్ బాక్స్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందులో ఉన్న ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి అందులో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో ఆహార విషయంలో సరిగా వండడం లేదని, వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అందుకు గల కారణాలను పరిశీలించవలసిందిగా జిల్లా విద్యాధికారి జగదీశ్వర్‌ను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ పాఠశాలల్లో మౌళిక వసతులు పరిశీలించి పాఠశాలల్లో చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడానికి గమనించి చుట్టు పరిసరాలలో శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. .పాఠశాల పరిసర ప్రాంతాలలో నీటి ట్యాంక్ లీకేజీని గమనించి లీకేజీని అరికట్టుటకు నివేదికలు సమర్పించి నీటి వరదను అరికట్టాలని సూచించారు.పాఠశాల క్లాస్ రూమ్‌లను పరిశీలించారు. పిల్లల భవిష్యత్తు ఆలోచనల పైన పిల్లలతో సంభాషించారు. పాఠశాలలోని వంట గదిని, వంట సామాగ్రి నిల్వలు, గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. పిల్లల కోసం తయారు చేసిన మధ్యహ్నం భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో వరంగల్ తాహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే డాటా ఎంట్రీ పక్కాగా నిర్వహించాలి

కలెక్టర్ సత్యశారద

ఎంపీడీఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డాటాను జాగ్రత్తగా పక్కాగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులకు సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సత్య శారద వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ సత్యశారద ఈ సందర్భంగా అధికారులకు డేటా ఎంట్రీ చేయడంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు నవంబర్ 30 లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈతనిఖీలో జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందా రాజన్, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఈడీఎం రాజకుమార్‌లు పలువురు ఉన్నారు.

మాజీ ఎంపీటీసీ భిక్షపతి మృతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్య నగర్ కాలనీకి చెందిన సీపీఐ(ఎం(పార్టీ మాజీ ఎంపీటీసీ బలబద్ర భిక్షపతి (80) శనివారం మరణించారు. భిక్షపతి సీపీఐ(ఎం) పార్టీ నుండి ఎనుమాముల గ్రామపంచాయతీలో రెండుసార్లు వార్డు సభ్యునిగా, మరోసారి ఎంపీటీసీగా, ఎనుమాముల గ్రామ ప్రజలకు సేవలందించారు. కాగా భిక్షపతి మృతి విషయం తెలిసిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. భిక్షపతికి నివాళులర్పించిన వారిలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచనసారయ్య, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్, అడుప మహేష్, త్రికోవెల శ్రీను తదితరులు ఉన్నారు.

కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయండి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 26న జరుగుతున్న ర్యాలీని జయప్రదం చేయాలని రైతు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. రైతు కార్మిక సంఘాల నాయకులు శనివారం ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ వరంగల్ కూరగాయల మార్కెట్‌లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు జరుగుతున్న ర్యాలీలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గంగుల దయాకర్, వీరగోని శంకరయ్య, గోనె కుమారస్వామి, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, సాగర్, భాస్కర్, పాషా, రాజయ్యలు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు..

కార్యకర్తలకు అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ -నర్సంపేట

అక్రమంగా కేసులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వాసవీ కళ్యాణ మంటపంలో నర్సంపేట నియోజకవర్గ , బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, మాజీ మార్కెట్ ఛైర్మెన్లు, క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ ఛైర్మెన్, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ సబ్ డివిజన్‌లో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని, పోలీస్ చర్యలు హద్దులు మీరుతున్నాయన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు రాసిన పరిష్కారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల్లో, గ్రామాలలో, తండాలలో, భూతగాదలలో పోలీసుల జోక్యం పెరిగిందన్నారు. అమాయకులపైన ముఖ్యంగా గిరిజనులపైన, దళితులు, బలహీనవర్గాలపైన, పోలీస్‌లు ఏకపక్షంగా కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకుల కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. జరుగుతున్న అవినీతి, అక్రమ కేసులపైన రాష్ట్ర స్థాయి ఏజెన్సీలు సంప్రదించి న్యాయపోరాటం చేస్తామని, హైకోర్టును, ఎస్సీ ఎస్టీ కమిషన్లతో పాటు హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేయడానికి, బీఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నెక్కొండ, చెన్నారావు పేట, నర్సంపేట పోలీస్ స్టేషన్‌లలో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. అధికార పార్టీ నేతలు, పోలీస్‌లు చేస్తున్న అవినీతి అక్రమాలపైనా అన్ని ఆధారాలతో, అవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు, ధర్నాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్ని కేసులైనా భయపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈనెల 25 వ తేదీన మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. చరిత్ర మలుపు తెప్పిన రోజు నవంబర్ 29 కేసీఆర్ దీక్ష దివాస్‌ను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని కోరారు. నర్సంపేట నియోజక వర్గ అభివృద్ధికి నేను స్వయంగా కేసీఆర్‌ను ఒప్పించి అనేక నిధులను తీసుకువస్తే నేడు వాటిని రద్దు చేయించారని, వీటిపైన నిరసనలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలు రైతుల సమస్యలైన రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధాన్యం, పత్తి కొనుగోళ్లకు దిక్కులేదన్నారు. సంవత్సర కాలంలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. ఈసమావేశంలో జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, చెట్టుపెల్లి మురళీధర్‌రావు, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బానోతు సారంగపాణి, సంగాని సూరయ్య, నామాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ శిక్షణలో రాణించాలి

డీఐఈఓ డాక్టర్ శ్రీధర్‌సుమన్

నవతెలంగాణ-వరంగల్

ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా విద్యార్థులు ఆయా గ్రూపుల్లోని ఉద్యోగ శిక్షణలో రాణిస్తూ తగు నైపుణ్యాలను పెంచుకోవాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా విద్యార్థులు ఒక వైపు రోజూ కళాశాల చదువుతో పాటు పలు శిక్షణా సంస్థల్లో వృత్తి నైపుణ్యం పెంచుకోవ దానికి ఒకేషనల్ విద్యార్థులు కృషి చేయాలన్నారు. శనివారం వరంగల్ పట్టణంలోని కృష్ణాకాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంజీఎం ప్రభుత్వ ఆస్పత్రిలో శిక్షణ పొందుతున్న నేపథ్యంలో విద్యార్థుల ప్రగతిని సమీక్షించడానికి తనిఖీ చేపట్టారు. ఆస్పత్రిలోఒకేషనల్ విద్యార్థుల హాజరు, అభ్యసన పద్ధతులను పరిశీలించారు. ఆస్పత్రిలో వైద్యసేవలు, రోగుల కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర అంశాలను తమ నోట్స్‌లో రాయాలని సూచించారు. విద్యార్థులు తమ అనుభవాలను రికార్డుల్లో రాయాలన్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నిర్వహించబడుతున్న బల్క్ కుట్టు శిక్షణా కేంద్రంలో కమర్షియల్ గార్మెంట్ మేకింగ్ (సీజీఎం) కోర్సు విద్యార్థుల శిక్షణను సైతం పరిశీలించారు. భారీ ఎత్తున నిర్వహించబడుతున్న కుట్టుశిక్షణ కేంద్రంలో విద్యార్థులకు నూతన పద్ధతులను నేర్చుకోవడానికి వీలుందని, విద్యార్థులు తగు రీతిలో నేర్చుకుంటూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. ఈపర్యవేక్షణలో కళాశాల ఇన్‌ఛార్జులు కల్పన, ప్రేమలత, సందీప్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

విద్యారులు కష్టపడి చదివి

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎంఈవో గాయపు లింగారెడ్డి



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి ఆకాంక్షించారు.పర్వతగిరి మండలంలోని కొంకపాక ఉన్నత పాఠశాలలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రతిజ్ఞ దివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎ.భిక్షపతి పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వేరో నాయకులు కొంకపాక ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, పాఠశాల లైబ్రరీకి పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారే జయరాజ్, కందికట్ల ప్రవీణ్‌లు మాట్లాడుతూ పేదరికాన్ని జయించాలంటే చదువు ఒకటే ఆయుధమన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను కుల మతాలకతీతంగా ఉన్నత స్థాయిలో నిలపడమే స్వేరో నెట్‌వర్క్ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో కొంకపాక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్, బానోత్ రమేష్, ఎద్దు రాహుల్ మండల నాయకులు డి.సంతోష్ , డి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మామిండ్లవీరయ్యపల్లె గ్రామంలో శనివారం ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకునర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సన్న రకాలు వరి ధాన్యం పండించిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్‌ను అందించిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలోనే రైతులకు గిట్టుబాటు ధరలు అందుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఏపీఎం సునీత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, పురుషోత్తం, ఏడాకుల సంపత్‌రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన

భోజనం అందించాలి

ఎంపీడీఓ శంకర్ నాయక్



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులకు రుచి, సుచికరమైన భోజనం అందించాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర వసతి గృహలను సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని సదుపాయాలను, భోజన పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెనూ ప్రకారం భోజన పదార్థాలను అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. గుడ్లు, పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక హాస్టల్ వార్డెన్లు రవి కుమార్, వీరన్న పంచాయతి కార్యదర్శి రఘు, అంగన్‌వాడీ కార్యకర్త మంజు, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నాయకుడు కరుణాకర్ మృతి

నాయకుల నివాళులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకుడు రంగు కరుణాకర్ శనివారం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, యూత్ నాయకుడు నరెడ్ల సంతోష్, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్, బొట్ల కనకరాజు, బోట్ల వెంకటేశ్వర్లు, వీరస్వామి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు పట్ల

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ టి.వెంకటస్వామి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ లను శనివారం ఆయన సందర్శించి తనిఖీలు నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం అందిస్తున్నారా ? లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్యాభివద్ధికి నిరంతరం ఉపాధ్యాయులు కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ, ఎనుగల్లు గ్రామాల్లో శనివారం ఓటరు నమోదు సవరణ కార్యక్రమాలను రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బి. కస్నానాయక్ పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడి తగు సూచనలు చేశారు. యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీఎల్‌వోలు రవి, తిరుపతి, అశోక్, రమాదేవి, యాకస్వామి, రేణుక, రమేష్, కిట్టు, శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పియాల ప్రకాష్ అన్నారు మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాన్ని దళిత సంఘాల నాయకులు శనివారం విడుదల చేశారు ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన దళితులపై వివక్ష తగ్గలేదన్నారు రాజ్యాంగాన్ని కాపాడుకున్నప్పుడే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు తూముల సదానందం మేకల చేరాలు తొందూరి ఎల్లన్న కండే సుధాకర్ చెప్పియాల ప్రభాకర్ సాతూరి రాజమౌళి మేక రమేష్ డాక్టర్ ఏదిలాపురం తిరుపతి రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి బొల్లంపల్లి రాజు ప్రేమ్ రాజ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం వంగ పహాడ్‌లో డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలం అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో భాగంగా సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500లు బోనస్ ప్రతీ రైతు బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంజపూరి రాము, సముద్రాల సూర్యనారాయణ, నలుబోల రవీందర్, డివిజన్ అధ్యక్షులు పొన్నాల రఘు, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, పాక్స్ అధ్యక్షులు మేరుగు రాజేష్, గండు అశోక్, దోమ కుమార్, వాసాల వంశీ, అరికిల లెనిన్, గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే డాటా ఎంట్రీ పకడ్బందీగా చేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను తప్పులు లేకుండా పకడ్బందీగా డాటా ఎంట్రీ చేయాలని హసన్ పర్తి ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం హసన్‌పర్తి మండలం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటింటా సర్వే చేసిన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గడువులోగా తమకు ఇచ్చిన కుటుంబాల వివరాలను నమోదుచేసి అందజేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కర్ణాకర్‌రెడ్డి, ఇజిఎస్ ఏపీవో విజయలక్ష్మి, సూపర్వైజర్‌లు, ఎన్యూమరేటర్‌లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ పీడీని కలిసిన టీజీవోలు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు డిఆర్డిఏ పీడిగా బాధ్యతలు చేపట్టిన మేన శ్రీనును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు డి.మురళీధర్ రెడ్డి, సహాధ్యక్షులు ఆకవరం శ్రీనివాస్‌కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, అన్వర్‌హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్‌మహేష్ కుమార్, చంద్రశేఖర్, రఘుపతి రెడ్డి, కోల రాజేష్ కుమార్, సంతోష్ కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు .

పేదలకు అండగా కళ్యాణలక్ష్మీ : ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం కాజీపేట మండల పరిధిలోని 44, 45,46,64 డివిజన్లపరిధిలోని 42మంది లబ్ధిదారులకు రూ.42,04,872 విలువైన చెక్కులను, రూ.5.10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 14 మందికి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పేదప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందన్నారు. కాజీపేట మండల పరిధిలోని ఎవరు భూకబ్జాలకు పాల్పడినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ సమస్య ఉన్నా టోల్‌ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి వారి సమస్యను తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచంధర్, జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు రాజారపు స్వామి, జక్కుల సదానందం, సదానందం, వస్కుల నాగరాజు, కుర్ల మోహన్, బైరి లింగామూర్తి , వస్కుల శంకర్, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ-కృష్ణ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-కమలాపూర్

అక్రమంగా తరలిస్తున్న 7 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసునమోదు చేసినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు టాస్కఫోర్స్ సంయుక్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు ఉప్పల్‌కు చెందిన మట్టఅశోక్, మట్ట రమేష్,పోలు రమేష్ అను ముగ్గురు కలిసి అక్రమంగా పిడిఎస్ బియ్యంను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు వారిలో మట్టఅశోక్, మట్ట రమేష్‌లను ఉప్పల్ రైల్వే స్టేషన్ బయట పట్టుకొని వారి నుండి 7 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేయగా పోలు రమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎన్‌సిసి విద్యార్థుల సేవలు దేశానికి ఎంతో అవసరం



నవతెలంగాణ-నయీంనగర్

కళాశాల స్థాయినుండే ఎన్‌సీసీలో చేరి క్రమశిక్షణతో ఎదిగే విద్యార్థుల సేవలు మనదేశానికి ఎంతో అవసరమని మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పి.వెంకన్నఅన్నారు. ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా పింగళి డిగ్రీ, పిజి కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూ కళాశాల స్థాయినుండే ఎన్‌సిసిలో చేరిన వారికి ఉత్తమమైన క్రమశిక్షణ అలవడుతుందన్నారు. దేశభక్తి, నీతినిజాయితీతో సేవాలందించే వారికోసం ఈసమాజం ఎదురుచూస్తుందన్నారు. విద్యార్థులు మానవ అక్రమరవాణా పట్ల, సంఘవిద్రోహక శక్తులపట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు. సిడబ్ల్యూసి సభ్యులు కజాంపురం దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏర్పరచుకున్న ఉత్తమ లక్ష్యాలకనుగుణంగా కృషిచేసి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని, ఎలాంటి అవాచనీయ సంఘటనలు ఎదురైనా గమ్యంవైపే పయనించే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా నిరంతకృషి, పట్టుదల క్రమశిక్షణ అలవరచుకున్న మీరంతా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థులు సేవాగునాన్ని, దేశభక్తిని చాటే చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఇంచార్జ్ సువర్ణ, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో-ఆర్డినేటర్ అరుణ, ఎన్‌సిసిసీనియర్,జూనియర్ అండర్‌ఆఫీసర్,క్యాండిడేట్స్ పాల్గొన్నారు.

క్రీడాల్లో మాస్టర్జీ వికాస్ విద్యార్థుల ప్రతిభ

- **రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన మాస్టర్ వికాస్ విద్యార్థులు**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాస్టర్జీ వికాస్ విద్యార్థుల క్రీడాలో ప్రతిభ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన మాస్టర్ వికాస్ విద్యార్థులు శనివారం హనంకొండ జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మాస్టర్జీ వికాస్ విద్యార్థి అండర్-8, 300 మీటర్ల విభాగంలో గాజుల డేవిడ్ గోల్డ్‌మెడల్ సాధించి ప్రథమస్థానంలో నిలిచాడు. అండర్- 10 విభాగంలో మామిండ్ల రుత్విక్ లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్‌మెడల్ సాధించాడు. ఇరువురు విద్యార్థులు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకుఅర్హత సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్జీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిఈటి సాయికుమార్‌ను విద్యాసంస్థల చైర్మన్ ఎస్.సుందర్‌రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్జీ వికాస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రాగివాణి, వైస్‌ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఏవో కక్కెర్లనాగరాజు,పిఈటి సాయికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే : ఎమ్మెల్యే నాయిని



- **వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు**
- **పేదలకు ఇండ్లు ఇవ్వడం మా బాధ్యత**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను నిజమైన అర్హులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా గతంలో రెండు పడకల కోసం కేటాయించిన స్థలంలో ఉన్నఅర్హులకు ఇళ్లను అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్‌నగర్, జితేందర్ నగర్‌లలో పర్యటించారు. నేరుగా స్థానిక ప్రజల ఆవాసాలను పరిశీలించారు. నిర్మాణం చేపట్టి ఏళ్ల తరబడి తమస్వార్థ రాజకీయాలకోసం, దళారుల లబ్ధికోసం జాప్యం చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పలుమార్లు జిల్లా కలెక్టర్, ఎంపీతో చర్చలు జరిపామని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండుపడకల ఇళ్లకు ప్రభుత్వం కొత్త విధి విధానాలను రూపొందిస్తున్న క్రమంలో జాప్యం జరుగుతుందన్నారు. గతంలో, ఎన్నికల ముందు చాలా సందర్భాల్లో చెప్పినట్లు డబ్బులు ఇచ్చిన వాళ్లకు, అర్హులుకానీ వాళ్లకు ఇండ్లురావని ఎవరైనా పేదల నుండి డబ్బులు తీసుకుంటే సహించేది లేదని వారిని జైలులో పెడతామని హెచ్చరించారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో భూ నిర్వాసితుల, లబ్ధిదారుల పేర్లు ఉన్నాయని చట్ట ప్రకార మే ఇళ్లను అందిస్తామన్నారు. పోతననగర్, న్యూ శాయంపేట నిర్వాసితులకు ఇళ్లను అందించే బాధ్యత నాదేనని ప్రతి ఒక్కరి సమస్య చూసినని తప్పకుండా న్యాయం చేస్తాను అన్నారు. మా ప్రజాప్రభుత్వం తెరిచిన పుస్త కంలాగా పరిపాలన కొనసాగిస్తుందని ఇల్లురాని వారికి ఇందిరమ్మ ఇళ్లపథకంలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బంక సంపత్, నాయకులు తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

'ఆశల వర్కర్ల ఛలో ఢిల్లీ' జయప్రదం చేయాలి

- **కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి**
- **ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవి**



నవతెలంగాణ-నయీంనగర్

ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న నిర్వహించనున్న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశావర్కర్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపునిచ్చారు. హన్మకొండ సుందరయ్య భవనంలో కె.పద్మ అధ్యక్షతన నిర్వహించిన ఆశాజిల్లా కమిటీ సమావేశంలో కాసు మాధవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన ఒకవైపు ధరలుపెరుగుతుంటే మరో వైపు అత్తెసరు పారితోషికాలతో, అధిక పని భారంతో ఆశలు సతమతమవుతున్నారన్నారు. తమను కార్మికులుగా గుర్తించాలని, కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని, సామాజిక భద్రతకింద నెలకు కనీసం రూ. 10వేల పెన్షన్, అదనపు పనులకు అదనంగా పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశంలో అందరు ఆశ కార్యకర్తలకు ఒకేవిధమైన పని పరిస్థితులు కల్పించాలని, నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలన్నారు.

అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.1000లు ఉన్న పారితోషికాన్ని రూ.2వేలకు పెంచి చెల్లిస్తుందని, ఇప్పుడున్న ధరలకు ఇది ఎంత మాత్రం సరిపోదని, అన్నిరాష్ట్రాల్లో ఇప్పుడు ఇస్తున్న పారితోషికాలు కూడా గతంలో నిర్ణయించినవే కాబట్టి అవికూడా పెంచిఇవ్వాలని కోరారు. ఆశాలకు పనిభారం తగ్గించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం 29న జరిగే పార్లమెంటు మార్చ్ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎంను శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా గుర్తించి, బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలని, కనీస వేతనం ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య రంగానికి 6శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మహేశ్వరి, లీల, శోభ, సిహెచ్.రాజేశ్వరి, కె.కల్పన,సూర్యకళ,పుతిలి, యాకూబీ, శ్రీవాణి, కె.సంధ్య, జి.పద్మలు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-నడికూడ

పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజులు విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం పరకాలలో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజులు విడుదల కాకపోవడంతో, విద్యార్థులు ఫీజులు కట్టలేక, చదువు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్ లోఉన్న బిల్లులు విడుదలచేసిన ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు విడుదల చేయడంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఫీజులుపెండింగ్‌లో ఉండడం వల్లే విద్యార్థులకు ఈ పరిస్థితి వచ్చిందని, ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం మొండిచేయి చూపిందన్నారు. ఎన్నికల ముందు పెండింగ్‌లో ఉన్న ఫీజులు అన్ని విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని నెరవేర్చలేదని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సర కాలం అవుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల మాత్రం మాట దాటవేస్తుందని, దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, పరీక్ష సమయంలో కాలేజీలు బంద్ కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు జి.శివశంకర వరప్రసాద్, ఎన్.విజేందర్ రెడ్డి, ఎస్.సాయిమనోజ్, ఓ.అంజి, డి.జాషువా, బి.భరత్, జి.సత్యశోదక్, వెంకటేష్, మహేష్ చంద్ర, నూరుద్దీన్ జాన్ పాల్గొన్నారు.

ప్రతీనెల 30న పౌర హక్కుల దినం నిర్వహించాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతీనెలా 30న పౌర హక్కుల దినం నిర్వహించాలని కోరుతూ కాజీపేట తహశీల్దార్ బావ్‌సింగ్‌కు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబ య్య, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డంఅశోక్‌లు శనివారం వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తరతరాలుగా కులవివక్షత, అంటరానితనం, అనేక అవమానాలకు గురవుతున్న దళితుల ఆత్మ గౌరవం కోసం సమాజంలోని అన్నివర్గాల ప్రజలుకలిసి మెలిసి ఉండేలా కాజీపేట మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతినెల 30న ఏదైనా ఒక గ్రామంలో పౌర హక్కుల దినం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎన్నో రేట్లు అభివృద్ధి చెందిన భారతదేశంలో నేటికీ సాటి మనుషులను మనుషులుగా చూసే వ్యవస్థ ఇంకా రాలేదని, సనాతన ధర్మంపేరుతో నేటికీ కొన్ని గ్రామాలలో దేవాలయాలలో ప్రవేశం, మంచినీళ్ల వద్ద, గ్రామ పంచాయతీల వద్ద దళితులపై వివక్షత కొనసాగుతుందని పైకి కనపడని అనేకరకాల వివక్షతలు ఎస్సీ, ఎస్టీలు అనుభవిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉన్న దాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వలన దళితులపై దాడులు, దౌర్జన్యాలు, కులాంతర వివాహాలు చేసుకుంటే కుల దురహంకార హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వాలుమారిన వ్యక్తులు పాలకులుగా మారుతున్నారు తప్ప వారి విధానాలు ధనవంతులకు, అగ్రవర్ణాలకు అనుకూలంగా ఉంటున్నాయన్నారు. గ్రామాలలో సభలు, సమావేశాలు, సహపంక్తి భోజనాల ద్వారా ప్రజలందరినీ చైతన్య పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూరి కోమల, స్వరూపలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 48 డివిజన్ చెందిన రామిండ్ల విజయకుమార్ ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంలో మరణించగా విజయ్ కి విద్యుత్ శాఖ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఎక్స్‌గ్రేషియా గా మంజూరు చేసిన రూ 5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ట్రాన్స్‌కో అధికారులతో కలిసి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబుబాకర్, డివిజన్ అధ్యక్, విద్యుత్ శాఖ అధికారులు ఏడి సుబ్రహ్మణ్యం, ఏఈ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డికి ప్రశంసా పత్రం



నవతెలంగాణ-నయీంనగర్

కేసు దర్యాప్తు అధికారిగా ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి తెలంగాణరాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా శనివారం ప్రశంసాపత్రం అందుకున్నారు. వివరాల్లోకి వెళితే ప్రస్తుత సుబేదారి ఇన్‌స్పెక్టర్‌పి.సత్యనారాయణరెడ్డి 2021లో ఖమ్మం రూరల్ ఎస్‌హెచ్ఓగా పనిచేస్తున్న సమయంలో కోదాడ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొలెరోవాహనంలో విశాఖపట్నం నుండి మహారాష్ట్రకు 170 కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని రిమాండ్‌కి తరలించగా నిందితులకు ఖమ్మం జిల్లా న్యాయమూర్తి ఆగస్టు 5న రూ. 1లక్ష జరిమానా, 20 ఏళ్ల కారాగార జైలుశిక్ష విధించారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ప్రత్యేక ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఐటీ సొల్యూషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ పట్టణంలోని నయిం నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రోడేక్ ఐటి సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి మంచి అవకాశం దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రొప్రైటర్ రాజేష్ నాయక్‌ను ఎమ్మెల్యే అభినందించారు.ఈకార్యక్రమంలో 53వ డివిజన్ ప్రెసిడెంట్ బాబాభాయ్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, ఎర్ర మహేందర్, ఎంపీ ఆనంద్,డాక్టర్ శ్రవణ్,పల్లకొండ సతీష్, ఓబీసీ డిపార్ట్మెంట్ జిల్లా కో-ఆర్డినేటర్ కల్లూరి పవన్,రాజేష్, మట్టెడ అనిల్, ఖాసీం, సుగుణకర్ రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **హనుమకొండ జెడ్పీ సీఈఓ విద్యాలత**



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హనుమకొండ జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత అన్నారు.శనివారం హసన్ పర్తి మండలంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజీలో సీఈఓ విద్యాలత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీసీఈవో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలను పరిశీలించి వంట గది, స్టోర్‌రూమ్, తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, స్టాఫ్‌నర్స్ రమ్య, మాధవి పాల్గొన్నారు.

ఐడియల్ స్కూల్ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



నవతెలంగాణ-నయీంనగర్

డిసెంబర్ 22 న జరిగే ఐడియల్ హైస్కూల్ 50వ వార్షికో త్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరుతూ శనివా రం హనుమకొండలో నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్, ప్రెసిడెంట్ సయ్యద్ సుజాఉద్దీన్ ఫెరోజ్, శాంతి సంఘం అధ్యక్షులు అనీష్‌సిద్ధికి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-దామెర

తమతో పాటు కలిసి పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రుడు మరణించడంతో తోటి మిత్రులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసి అండగా నిలిచారు. మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన గోవిందు రాజు ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న మిత్రులు శనివారం 70 వేల రూపాయలు మతుడి పిల్లలకు అందచేసారు. కార్యక్రమంలో 1995-96 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' కళాయాత్ర ప్రదర్శనలు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది సమీపిస్తుండడం, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంతో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాల్లో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాలలో కళాయాత్ర ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, డిపిఆర్ ఓ ఆదేశాల మేరకు మైస ఎర్రన్నతో పాటు కళాబంద సభ్యులు దుప్పటి రవి, మాంకాల యాకూబ్, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, బండారి అనిత, గడ్డం రజితలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

ప్రజాపాలన, నర్సరీల పురోగతిపై సమీక్ష



నవతెలంగాణ-ఆత్మకూరు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బందితో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ పంచాయతీల వారీగా ఉపాధి హామీ పనుల ప్రగతి, ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష చేయడం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిగ్రామంలో నర్సరీ ఏర్పాటుకు టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు. ఆయా నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అలాగే ఈనెల 26న ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన- ప్రజావిజయోత్సవాలు,అన్ని జీపీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అలాగే సీఇఇపీసీ సర్వే డేటా నమోదు ప్రారంభమైందని ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం డాటా ఎంట్రీ పూర్తి చేయాలని కార్యదర్శులను సూచించారు. కార్యక్రమంలో ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, టిఏ లు, పంచాయతీ కార్యదర్శులు ఎఫ్ఎలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని గుడేప్పహడ్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది కొండ రఘుపతి తండ్రి సాంబయ్య ఇటీవలే మృతి చెందగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపిటిసి పరికరాల వాసులు ఎమ్మెల్యే రేవూరి ఆదేశాల మేరకు శుక్రవారం సాంబయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జనగాం ప్రభాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బూర రాజేందర్, బోటిక బిక్షపతి, టౌన్ పార్టీ కార్యదర్శి అలువాల రవి, ఓరుగంటి కరుణాకర్‌రెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం నవంబర్ 24, 2024

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా డిఈఓ రాజేందర్ ఆదేశించారు. శనివారం దుబ్బపేటలోని కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకోన్నారు. పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణ సాధించేందుకు తీసుకుంటున్న చర్యలకు గురించి స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరితో చర్చించారు. కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, సిఆర్పి సమ్మయ్య పాల్గొన్నారు.

రాంనగర్ పంచాయతీని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీని శనివారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పంచాయతీ పరిధిలోని ఎల్బీనగర్ మాన్యతండా గ్రామాలలోని వీధులను కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో కలిసి గ్రామ సభలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించి వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో కల్పించాల్సిన అవసరాలు, ప్రజలకు కావలసిన సౌకర్యాలను గ్రామస్తులు అర్జీల ద్వారా తెలిపారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు గ్రామములలోనీ వీధులను సందర్శించారు. కార్యక్రమంలో నిర్మాన్ సంస్థ, ఇతర కార్పోరేట్ సంస్థల ప్రతినిధులు, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్‌రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

'చిన్న కాళేశ్వరం'కు రూ.571కోట్ల కేటాయింపు

రెండేళ్లలో 45వేల ఎకరాలకు సాగునీరు

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని శాసనసభ నియోజకవర్గ పరిధిలోని 63గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మహదేవపూర్ మండలంలోని బీరసాగర్ వద్ద 2007లో



ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటి దాకా 75శాతం పూర్త య్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు మహదేవపూర్, కాటారం, మహాముత్తారంతో పాటు ఐదు మండలాలకు మొత్తం 45వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు చేయూతనందించాలి

సీపీఐ(ఎం) నాయకులు బందు క్రాంతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరుపేద కుటుంబానికి చెందిన అనిల్‌కు ప్రజాప్రతినిధులు అధికారులు ఆపన్న హస్తం అందించాలని సీపీఐ(ఎం) నాయకులు బందు క్రాంతి కోరారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్ గడ్డ 11వ వార్డులో కాలినేని అనిల్ ఉపాధి కొరకు వలస వచ్చి గత



పన్నెండు సంవత్సరాలుగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని భాస్కం గడ్డలో నలుగురు కుటుంబ సభ్యులతో నివసిస్తుండేవారని, అనారోగ్యంతో తల్లిదండ్రులను, ఇద్దరు సోదరులను ఇటీవల కాలంలో కోల్పోయి ఏ ఆధారం లేని హృదయ విదారకర దుస్థితిని చూసి చెల్లించిన సీపీఐ(ఎం) నాయకులు బందు క్రాంతి సుజాత దంపతులు అనిల్ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. వారికి కనీసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని ఆ కుటుంబానికి చేయూతను అందించాలని క్రాంతి దంపతులు వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య కుమారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో సబ్ కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

త్వరలో జరుగనున్న ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కాటారం డివిజన్ సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ మండలంలోని కొయ్యూర్ ఎమ్మార్సీ



భవనంలో ఉన్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం కొయ్యూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సామగ్రి,స్టోర్ గది, తనిఖీ చేశారు. నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలని ఉపాధ్యాయులను, వంట కార్మికులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఎంఈఓ పాల్గొన్నారు.

కేజీబివి పాఠశాలలో తహశీల్దార్ తనిఖీ

మల్లారంలోని కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలను తహశీల్దార్ రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. వంట సామగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఆర్ఐ గొట్టం నరేశ్, పాఠశాల ఎస్ఓ మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.



మండలంలోని నైన్‌పాక శివారులో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మూడు ఇసుక లోడు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా వస్తుండగా ఆ ట్రాక్టర్లను పట్టుకుని ముగ్గురు వ్యక్తులు దామరంచపల్లికి చెందిన బండి కిరణ్, రాయపల్లికి చెందిన నీటూరి లింగారావు, రేగొండకు చెందిన పట్టెం శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, యాకయ్య కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం, నాగరాజు, సందీప్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి నారాయణబాబు సూచించారు. డిసెంబర్ 14వ



తేదీన జరగబోయే న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదులతో లోక్ అదాలత్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, స్పెషల్ పిపి విష్ణువర్ధన్‌రావు, అడిషనల్ పి.పి ఎండీ రఫీక్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్‌కుమార్, కొత్తపల్లి చిరంజీవి, పారనంది సురేందర్, రావుల రమేష్, మడిపెల్లి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బజరంగ్‌దళ్ బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబటిపల్లి అమరేశ్వర ఆలయంలో ఈ నెల 21న హనుమాన్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించడం, గతంలో మూడుసార్లు హుండీని దొగలించారు. వెంటనే నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు సూరారంలో బంద్ నిర్వహించగా ప్రశాంతంగా ముగిసింది.

సంపూర్ణ ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి

ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

సరైన ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్‌రావు, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వాళన చేసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అత్యధిక స్థాయిలో క్షేత్రస్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మా ఆడబిడ్డలు, ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆపన్నహస్తం, వారి ఆరోగ్యం



సంరక్షణలో ఆత్మీయ నేస్తం అని అన్నారు. అధికశాతం మంది మహిళా ఉద్యోగులు ఉన్న శాఖలో రాష్ట్రంలో మాతా, శిశు మరణాలు తగ్గించాలనే పభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలు, శిశువులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి మెరుగైన జీవనానికి పాటుపడుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సరైన గుర్తింపు ఇవ్వాలని సూచించారు. ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరపున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్, ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని, త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు. మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రంలో మొదటి సారిగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని



ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల నుండి బయటపడవచ్చని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ అంగన్వాడీ టీచర్, ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, 2రోజుల పాటు కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు మాట్లాడుతూ సమాజంలో నేడు క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా ప్రాకుతున్న తరుణంలో పేదరికంలో ఉన్న చాలామంది మహిళలు సరైన ముందస్తు పరీక్షలు లేని కారణంగా మృతి చెందుతున్నారని గమనించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష, తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు

దివ్యాంగులను ఎవరు చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల మైదానంలో మహిళా అభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రీడోత్సవలను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయాల చైర్మెన్ రవి చందర్ లతో కలిసి మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవయవాలు పని చేస్తే లేవని ఆవేదన చెందకుండా క్రీడలలో, ఉద్యోగ రంగాలలో రాణించాలని కోరారు. వికలాంగుల కోసం రూ.50 కోట్లను కేటాయించిందని, ఇప్పటికే పలు రకాల వాహనాలు అందిస్తుండగా రానున్న రోజులలో వారు వ్యాపారాలు చేసుకుని అభివద్ధి చెందడానికి మాడల్ వాహనాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష, ఎస్సి కార్పొరేషన్ ఈడి తూల రవి, డిసిపిఓ ఓంకార్, నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దష్ట్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని, మరో జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించేలా చర్యలు చేపట్టాలి

సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహారం



కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు నాణ్యతను పాటించే లా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పౌర సరఫరాలు, విద్యా ఆరోగ్య, గురుకుల, ఎస్సి, ఎస్టీ, బిసి, బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, ఆసుపత్రి సూపరిండెంట్‌లతో ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటింపుపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడారు. అంగన్వాడీలలో సైతం పాలు , గుడ్లు, పప్పు ఆహార పదార్థాలు నాణ్యత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిడబ్ల్యు ఓను ఆదేశించారు.ఆహార తనిఖీ అధికారు లు జిల్లా లోని హాస్టల్స్, పాఠశాలలు, ఆసుపత్రులు తనిఖీ చేసి ఆహారం కల్తీ జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మధ్యాహ్న బోజన కార్మికులకు సైతం నాణ్యమైన వంట వండేలా అవగాహన కల్పించాలని, పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, బీసీ, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్, ఆర్‌సిఓలు పాల్గొన్నారు.

సర్వే డేటా ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే డేటా ఆన్లైన్ చేయు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసి కార్యాలయం నుండి ఆన్లైన్ ప్రక్రియ నిర్వహణపై రెవెన్యూ, పంచాయితీ రాజ్, ప్రణాళిక, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి అవుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియను విజయవతంగా పూర్తి చేయడం పట్ల సిబ్బందిని, సహకరించిన ప్రజలను అభినందించారు. అదే స్ఫూర్తితో డేటా నమోదును ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని, ఏ చిన్న పొరపాటుకు తావు ఉండకూడదని కలెక్టర్ సూచించారు. తహశీల్దార్లు, ఎంపిడివోలు, ప్రణాళిక శాఖ సమన్వయంతో డేటా



ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. సర్వే డేటా నమోదు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తిచేయాలని, ఇందుకోసం 619మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. సమాచారం పూర్తిగా అత్యంత గోప్యతగా ఉంచాలని, నమోదు కేంద్రాల్లోకి ఇతరులను అనుమతించొద్దని సూచించారు. ఆన్లైన్ చేసిన ఫారాలను ట్రంక్ బ్యాక్స్‌ల్లో భద్రపరచాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, సిపిఓ బాబూరావు, పాల్గొన్నారు.

రైతు ధర్నాను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు



రాష్ట్రంలో రైతులు, గిరిజనులు, దళితులు ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహబూబాబాద్ జిల్లాలో జరిగే రైతు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి శనివారం పిలుపునిచ్చారు.రాష్ట్రంలో రైతులు గిరిజనులు, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 25న బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన తలపెట్టిన గిరిజన, రైతు ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని జ్యోతి పిలుపునిచ్చారు.

ముమ్మరంగా ఆన్‌లైన్ డాటా ఎంట్రీ

నవతెలంగాణ-తాడ్వాయి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, ముమ్మరంగా కొనసాగుతుంది. శనివారం మండల అభివద్ధి అధికారి (ఎంపీడీవో) సుమన వాణి, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రేగ కేశవరావు, మండల పరిషత్ ఆఫీసర్ (ఎం పి ఓ) జాలా శ్రీధర్ రావు లు ఆన్లైన్ డాటా ఎంట్రీని పరిశీలించారు.



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) వివరాలను ఆన్లైన్ చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వారు సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించేటప్పుడు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ చేసేటప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దష్టికి తీసుకువచ్చి నివత్తి చేసుకోవాలన్నారు.తప్పులు దొర్లకుండా, సమయపాలన పాటించి తొందరగా పూర్తి అయ్యేటట్లు విధులు నిర్వహించాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30వరకు పూర్తిస్థాయిలో డాటా ఎంట్రీ చేపట్టి నివేదికలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయనున్నట్లు వారు తెలిపారు.

'రామప్ప'ను సందర్శించిన గయానా దేశ జర్నలిస్టులు

నవతెలంగాణ-ములుగు

హైదరాబాద్‌లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఎంసిహెచ్‌ఆర్డిలో శిక్షణ పోందుతున్న గయానా దేశానికి చెందిన 15మంది జర్నలిస్టులు శిక్షణలో బాగంగా శనివారం రామప్ప



దేవాలయాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి ఎంఎసిహెచ్ ఆర్ డి అధికారులు వసంత లక్ష్మి, రవి, ఎస్సై జక్కుల సతీష్, ఆర్ఐ రమేష్, తదితరులు ఉన్నారు.

రాజుపేట జెడ్పి పాఠశాలకు ఫ్రిడ్జ్ బహుకరణ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాల విద్యార్థులకు శ్రీలక్ష్మీ నరసింహ సేనా సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్‌చంద్‌శర్మ సుమారు 26వేల రూపాయల విలువచేసే వాటర్ ఫ్రిజ్‌ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మద్దెల నాగమణికి అంద



జేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు నాగమణి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు శాలువాతో ఈశ్వర్ చంద్ శర్మను సన్మానించారు. అనంతరం ప్రధానో పాధ్యాయురాలు మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తమ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీనరసింహ సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ శర్మ దష్టికి తీసుకువెళ్లారని స్పందించిన ఆయన పాఠశాలకు ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు ఈశ్వర్ చంద్‌శర్మ వారి తల్లి వసంతకుమారి చేతుల మీదుగా 80లీటర్ల ఫ్రిడ్జ్‌ను విద్యార్థుల కోసం అందించిన తెలిపింది. అనంతరం ఈశ్వర్‌చంద్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వేసవిలో పరిశుభ్రమైన చల్లని తాగునీరు అందుబాటులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసమే బహుకరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ వీరనారాయణ హనుమ పావని వి రాజ్యలక్ష్మి భూక్య మహాదేవి దాట్ల పద్మ వజ్జా సుజాత కే పోషన్న సిహెచ్ రామారావు కారం గణేష్ గుండారం శ్రీనివాస్ టి ప్రమీల రాస మల్ల సురేందర్ సంపూర్ణమ్మ గ్రామస్తులు గడ్డం కోటి కర్రీ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నక్సల్స్ చర్యలకు వ్యతిరేకంగా గొత్తి కోయల ర్యాలీ

నక్సల్స్ దాడులను నిలిపివేయాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మావోయిస్టులు పాల్పడుతున్న ఘాతుకాలకు నిరసనగా గొత్తి కోయ ఆదివాసీలందరూ శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లే కార్డులు, బ్యానర్లు పట్టుకొని నక్సల్స్ వెనక్కి వెళ్లాలంటూ నినాదాలు చేశారు. ములుగు జిల్లా వాజేడు మండలం బాల లక్ష్మీనగరం గ్రామానికి చెందిన అన్నదమ్ములైన ఉయిక అర్జున్, ఉయక రమేష్‌లను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ల నెపంతో నరికి చంపిన విషయం తెలిసిందే. అయితే దీనికి నిరసనగా ములుగు జిల్లావ్యాప్తంగా వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం, తాడువాయి ఆయా మండలాల పరిధిలో నివసిస్తున్న గొత్తి కోయ గిరిజనులందరూ



బస్టాండ్ నుండి వై జంక్షన్ వరకు సుమారు 3000మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టులను నిరసిస్తూ నినాదాలు చేశారు. వంజ ఉంగయ్య, మడి పండు, మడి ఐలయ్య, కురుసం నందు, కురుసం అడమయ్య కురుసం జోగయ్యలు మాట్లాడుతూ చతిస్గఢ్ ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం వలస వచ్చామని, ఎన్నో ఏళ్ళుగా ఆయా ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని అందరితో పాటు కలిసి జీవిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మమ్ములను ఆదరించి రేషన్ కార్డు, ఆధార్ కార్డు విద్యుత్తు, మంచినీటి సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. అలాంటి మాపై మావోయిస్టులు ఇన్‌ఫార్మర్లుగా భావించి దాడి చేసి హత్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఒకవైపు పోలీసుల బెదిరింపులు, సోదాలు చేయడం మరోవైపు మావోయిస్టుల హత్యలతో భయ పడుతున్నామని ఇక మాకు చావే శరణ్యమని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని గొత్తికోయలు ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులు మాపై దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు . దాడులు ఆపకపోతే అంతా ఏకం కావాలనిగొత్తి కోయలు పిలుపునిచ్చారు.

ఆర్టిజన్ అన్‌మ్యాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టీజీయు ఈఈయు సిఐటియు జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి

డిఈ, ఎస్ఈలకు మెమోరండం అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆర్టిజన్ అండ్‌మ్యాన్ విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీజీ యు ఈఈయు సిఐటియు అనుబంధ సంస్థ జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి,జిల్లా అధ్యక్షులు కోసరి భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా



కేంద్రంలోని డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో డిఈ పాపిరెడ్డి, సర్కిల్ సూపరింటెండెంట్ మల్సూర్ నాయక్‌కు విద్యుత్ ఆర్టిజన్ అన్‌మ్యాన్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి కోటి అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని ఇంక్రిమెంట్ ప్రొఫెషన్ కార్మికులకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యల్ల సురేందర్‌రెడ్డి, దాస్యపు స్వామి, ట్రెజరర్ ఎండి అంకుశావళి, వైస్ ప్రెసిడెంట్ దొంగరి సదయ్య, సేగ వేణుగోపాల్ రామ్మెన్కి సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య, సాంబశివరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల రాజేందర్, పడిదల రవీందర్‌రావు, అన్‌మ్యాన్ కార్మికులు నరేష్, జన్నె రవీందర్, హరిచందర్, సంపత్, సురేష్, సామర్ల పైడయ్య పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఫుట్‌పాత్ ఆక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ దామోదర్‌రెడ్డి తెలిపారు. రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఫుట్పాత్‌ను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి పోలీ సులు మున్సిపల్ అధికారులు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఫుట్పాత్ ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడంలో వ్యాపారవాణిజ్యవర్గాలతో పాటు ప్రజలు కూడా పోలీసులకు మున్సిపల్ వారికి సహక రించాలని సీఐ దామోదర్‌రెడ్డి సూచించారు. రోడ్డుపై పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫుట్ పాత్‌లను ఆక్రమించుకోవద్దన్నారు. ప్రజ లకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్డుపై ఫుట్పాతులు నాక్రమించుకుంటే కఠినచర్యలు తీసుకుంటామని చరించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించే కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు, పలు వురు పోలీసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నేతల పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కట్కూర్‌లో గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దూసరి సాయి బాబా, ఎనుగుల కరుణాకర్. బ్రెయిన్ స్ట్రోక్‌తో చనిపోయిన ముసీని శ్రీనివాస్ కుటుంబాలను, ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న గడిపే సిదినర్సయ్య, తమ్మడి శంకరయ్యలను కొమ్మూరి ప్రతాపరెడ్డితోపాటు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేతవెంకటాచారిలు ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలచొప్పున అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మురి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను ప్రజలను ఆదుకుంటా మని బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించిన శ్వేతా వెంకటాచారిని అభినందిస్తూ రానున్నరోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతూ పేదలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, కట్కూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నరసింహులు, గుర్రపు బాలరాజు, ఎద్దుహరీష్, జ్యోతిభాస్కర్, నీల రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

నవతెలంగాణ-లింగాలఘణపురం



యువత చెడువ్యసనాలకు బానిసలు కావద్దని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీష్మశర్మ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని నెల్లుట్లలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు మత్తు పదార్థాలు పానీయాలకు యువతదూరంఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగిఉండాలన్నారు. గంజాయి గుట్కా, మట్కా, మత్తు పదార్థాలు విక్రయాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అసాంఘిక కార్యక్రమాలు ఘటనలు వెంటనే వందకు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రవణ్ కుమార్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం వెలకట్టలేనిది

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బకుంటపల్లి లో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, టై, బెల్ట్, ఐడికార్డులు, పాఠశాల పూర్వవిద్యార్థి రొండ్ల దినేష్ సహకారంతో రూ.20వేల విలువైన మైకెసెట్ పాఠశాలకు అందించారు. దినేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమీర్,ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, శ్రీవిద్య,దీక్షిత, మమత,బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు రత్నం, రఘుమూర్తి, రజిత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలయ్య కుటుంబానికి సీపీఐ(ఎం) పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని ఇరవెన్ను లో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సట్ల మహేందర్ తండ్రి ఉప్పలయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం సీపీఐ(ఎం) బృందం పరామర్శించింది. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఎండి.షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, ఎదునూరి మదా ర్ బెల్లి సంపత్, పనికెరా రాజు, ముస్కు అరుణ, నాయినీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి దాతల చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని ఈరవెన్నుకు చెందిన సట్ల ఉప్పలయ్య ఇటీవలే మృతి చెందడంతో మహాత్మా హెల్పింగ్‌హాండ్స్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ ఒక క్వింటాలు బియ్యం, డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాచర్ల పుల్లయ్య 25 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులు సట్ల మహేందర్ మాట్లాడుతూతన కుటుంబానికి అండగా నిలిచిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు దేవోజి, ఎండి యాకూబ్ పాషా, చిదురాల ఎల్లయ్య, మహమ్మద్ జమాలొద్దీన్, గజ్జి రాజులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంపీడీవో ఏరాములు గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. శనివారం మండలంలోని గూడూరు గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి తరగతి గదులను, వంటగదిని, ఆహారధాన్యాలను, కూరగాయలను పరిశీలించి విద్యార్థినీలను భోజనంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి ఎంపీడీవో రాములు, పాఠశాల ప్రిన్సిపాల్ రేణుకరాథోడ్‌లు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రతివిద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. నాణ్యత గల ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో భోజన విషయంలో ఎలాంటి లోపాలు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూపీఎస్‌ను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్ఎం

మండల కేంద్రంలో గల ప్రాథమికోన్నత పాఠశాలను పాలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ఎం శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, ఎస్ విజయేందర్ లు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని వడిచర్ల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేష్ స్వామి వారి ఇంటి వద్ద శనివారం అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమంలో అంగరంగవైభవంగా గురుస్వామి బూడిది అంజయ్య స్వామి నిర్వహించారు. జనగామ ఏఎంసీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు(శివకుమార్)దంపతులు, రేగుయాదగిరి, వేణుగోపాల్ రావు, బాలుస్వామి, పరుశరాములు, మనోహర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే భోజనం అందించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తహసిల్దార్ ఎన్‌టి.ప్రకాష్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఎంఈఓ వెంకటరెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ ఆదర్శపాఠశాల, కస్తూర్భాగాంధీ గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు గురుకులాల ఆభరణాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే విద్యార్థులకు మెనూప్రకారం భోజనాలు అందించాల్సిన బాధ్యతలు ఆయా పాఠశాల ప్రిన్సిపాల్స్ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కస్తూరిబా బాలికల గురుకులంలో ఎండిఎం సమయంలో తనిఖీలు చేయగా విద్యార్థులకు శనివారం ఉండాల్సిన వంటకం కాకుండా వేరే వండడంతో అధికారులు ప్రిన్సిపాల్ గీత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటినుండైనా విద్యార్థులకు సరైన పోషకాహారం అందించనిపక్షంలో చర్యలుతప్పవని హెచ్చరించారు. అక్కడికి వచ్చిన అధికారులు విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారు.శనివారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌రిజ్వాన్ బాషా షేక్ ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకోవడంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని ఆమె పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ వసతి గహాలను పరిశీలించి, అక్కడి మౌలిక వసతులు, వంట సరుకులు, మెనూ తదితరవాటిపైనివేదికను ఇవ్వాల్సిందిగా జిల్లా,మండలస్థాయి అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో నలుగురు జిల్లాస్థాయి అధికారులతో కూడిన ఫుడ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసి, ప్రభుత్వ వసతి గహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూస్తామన్నారు. అదే విధంగా జిల్లాలో హౌస్‌లిస్టింగ్ ప్రకారం 99శాతం సర్వే ప్రక్రియ పూర్తయిందని, సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేందుకు సరిపడా డీటీపీఓలను తీసుకోవడం జరిగిందన్నారు. సర్వే వివరాల ఆన్లైన్ నమోదు ప్రక్రియను వారంలోగా పూర్తిసేలా కృషి చేస్తామన్నారు.

ఆదానిని అరెస్టు చేసి దేశ ప్రతిష్టను కాపాడాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రతిష్టను దిగజార్చిన అదానీ పై అమెరికాలో క్రిమినల్ కేసు నమోదు చేయడం దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లింది ని తక్షణమే అదానిని అరెస్టు చేసి దేశ ప్రతిష్టను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి మండలం లోని ఇరవెన్నులో సీపీఐ(ఎం)శాఖ మహాసభను పురస్కరించుకొని పార్టీ జెండాను ఎదునూరి మదార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు మదార్ అధ్యక్షత వహించగా కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత కుబేరుడుగా పేరొందిన ఆదాని దేశ సంపదను కొల్లగొట్టిన విషయం గురించి పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం చర్యల వల్లనే ఇటువంటి నేరాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ఇటీవల కార్పొరేట్ సంస్థలకు బ్యాంకుల్లోనీ రూ.12వేల కోట్ల రుణమాఫీ చేయడం వల్లనే ఆదాని ఆగడాలకు అంతులేకుండా పోయిందన్నారు.తక్షణమే అదానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు. ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేసి రూ.5లక్షలు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఎండి.షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, నాయకులు పనికిరా రాజు, నాయిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈరవెన్ను గ్రామశాఖ కార్యదర్శిగా ఏదునూరి మదార్

పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన ఏదునూరి మదార్ గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శి జక్కుల రాజు, కమిటీ సభ్యులుగా కొంతం నాగరాజు, కొంతం మహేందర్, కొనకటి బుచ్చయ్య, జక్కుల సోమన్న తదితరులు ఎన్నికయ్యారు.

బస్టాండ్‌ల సుందరీకరణకు నిధులు మంజూరు చేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

నియోజకవర్గ కేంద్రం పాలకుర్తి, తొర్రూరు బస్టాండ్‌లను సుందరీ కరణంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రాష్ట్ర బీసీసంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కోరారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మంత్రిని కలసి నిధులు కేటాయించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లా డుతూ నియోజకవర్గ కేంద్రం పాలకుర్తి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందనితెలిపారు. పాలకుర్తి బస్టాండ్‌లో సరైనవసతులు లేకపోవడంతో ప్రయాణీకులు రాజీవ్‌చౌరస్తా అనే బస్టాండ్‌గా వినియోగిం చుకోవడంతో బస్సులు పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుండి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుచున్నాయని మంత్రికి వివరించారు.

అరకొర వసతులు ఉ న్నప్పటికీ బస్సులను బస్టాండుకు వెళ్లాలని ఆదేశించ డంతో గత కొద్ది రోజులుగా బస్టాండుకు బస్సులు వెళుతున్నాయని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని మహబూబాబాద్ జిల్లాపరిధిలో గల తొర్రూరు బస్టాండుకు బస్సుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ఆర్టీసీ బస్సులు తొర్రూర్ కు వస్తాయని మంత్రికి వివరించారు. బస్టాండ్ ను పునరుద్ధరించడంతోపాటు మౌలిక వసతుల కల్పన కోసం పాలకుర్తి తొర్రూరు బస్టాండ్ లకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బస్టాండ్ల అభివద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

బాలయేసు పాఠశాల బస్సులను సీజ్‌చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్



నవతెలంగాణ-జనగామ

దేవురుప్పల మండలంలోని బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని వెంటనే ఈ బస్సులను తీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్నరాథోడ్ డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జనగామ ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా యాకన్నరాథోడ్ మాట్లాడుతూ భాష బాలయేసు ప్రవేట్ స్కూల్ బస్సులను శిక్షణ లేని డ్రైవర్లు నడిపిస్తున్నారన్నారు. అలాగే బస్సులో విద్యార్థులను తీసుకువెళున్నప్పుడు ఎలాంటి అటెండర్లు లేకుండా నడిపిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గత కొద్ది రోజుల క్రితం జిల్లాలోని అడవికిశోపూరుకు చెందిన ఒక విద్యార్థి గౌతమి మోడల్ స్కూల్ బస్సు దిగుతుండగా బస్సు టైర్ కిందపడి మృతిచెందిన సంఘటనను గుర్తు చేశారు. అయినప్పటికిని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కు బుద్ధి రావడం లేదన్నారు.

ఇప్పటికైనా జిల్లాలోని పాట ప్రైవేటు పాఠశాలల బస్సులను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడిపించాలన్నారు. లేకుంటే నిబంధన పాటించని పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమగౌడ్, జిల్లా నాయకులు కీర్తన, ఆర్య, రాజేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించాలి

- ఫైర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాధితు కుటుంబాల ధర్నా



నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని విజయ షాపింగ్ మాల్ అగ్ని ప్రమాదంలో చుట్టుపక్కల షాపులు దగ్ధమైన నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అంత్య అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కార్యాలయం ఎదుటఅగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధ్యత కుటుంబాల సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బూడిద గోపి మాట్లాడుతూ విజయ షాపింగ్‌మాల్ ఫైర్ యాక్సిడెంట్లో నష్టపోయిన చుట్టుపక్కల బాధిత వ్యాపారుల పేర్లు, నష్టపరిహారం అంచనాను ప్రభుత్వానికి నివేదికను అందించి వారికి న్యాయం చేయాలని కోరారు.

విజయ షాపింగ్‌మాల్ అగ్ని ప్రమాద ఘటనలో మంటలు వ్యాప్తిచెంది శ్రీ లక్ష్మీ షాపింగ్ మాల్ తో పాటు షాపింగ్‌మాల్ చుట్టుపక్కన ఉన్న ఎస్సార్ బ్రదర్స్, లక్ష్మిటైలరింగ్ అండ్ మగ్గం వర్క్స్, కల్కి భగవాన్ బట్టలదుకాణం,చందన బ్యాంగిల్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ వ్యాపార దుకాణాలలో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధం అయ్యాయా అన్నారు. ఈ నష్టాన్ని అగ్నిమాపక శాఖ అధికారులు నష్టాన్ని అంచనా వేసి జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. అగ్ని ప్రమాద ఘటన నెల రోజులు కావస్తున్న సంబంధిత జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి రైమాండ్ బాబు అందుబాటులో ఉండటం లేదని అన్నారు.

ప్రమాద ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికలో విజయ షాపింగ్ మాల్ ఘటనలో చుట్టుపక్కల షాపుల నష్టపోయిన వారి వివరాలు దరఖాస్తు రూపంలో తెలియజేసి 15 రోజులు గడుస్తుందన్నారు. అయినావారి నష్టం, నష్టం జరిగిన పద్ధతి తీరును ఫైర్ అధికారులు ఇప్పటికీ కలెక్టర్ కు ఎలాంటి నివేదిక ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. అగ్నిమాపకశాఖ అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఇంతపెద్దమొత్తంలో నష్టం వాటిల్లేదు కాదన్నారు. ఈ నష్టానికి అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యమేకారణమన్నారు.తక్షణం చుట్టుపక్కల నష్టపోయిన వారి వివరాలను సేకరించి, అంచనా వేసి జిల్లా కలెక్టర్‌కు నివేదించాలని డిమాండ్ చేశారు.

జనగామ పట్టణ కేంద్రంలో ఫైర్ సేఫ్టీ లేని షాపింగ్‌మాల్‌లను, బట్టల దుకాణాలను, సినిమాహాలను, పాఠశాలల, కళాశాలల,పెట్రోల్ పంపులు, ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ నిర్వహించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పి.కనకచారి, అజ్మీరా సురేష్‌నాయక్,సాంబరాజు,ప్రశాంత్ వ్యాపారులు శ్రీనివాస్, రాజశేఖర్, వీరమల్ల చంద్రశే ఖర్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు

నవతెలంగాణ-జనగామ కార్పొరేట్



నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మారుజోడు రాంబాబు నియమితులైన సందర్భంగా శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా ఈనెల 28న జిల్లా గ్రంథాలయంలో నిర్వహించనున్న ప్రమాణస్వీకార మహోత్సవానికి కలెక్టర్‌ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కొల్లూరు శివ, తాటి కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చి ఆ ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్ నెలకు రూ.6వేలకు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పరిష్కారం కోసం జనగామ పట్టణంలో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన నిరాహార దీక్షల దీక్షలను శనివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించారు. ఈ దీక్షలను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ బృందం ప్రారంభించగా, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, వివిధ రాజకీయ పక్షాల నాయకు లు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నేత పోకల జమునలు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ కొత్త పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నెలకు రూ.6వేల వరకు పెన్షన్లు పెంచడంతోపాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల నెరవేర్చకుండా రేవంత్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.6వేలు వికలాంగులకు, వృద్ధులు, వితంతువులకు అందజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వికలాంగుల మీద చిత్తశుద్ధి ఉంటే వికలాంగ మంత్రిత్వ శాఖను తక్షణమే ఏర్పాటు చేసి వారి సంక్షేమంపై దష్టి పెట్టాలని అన్నారు. వికలాంగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ చేసే పోరాటాలకు రాజకీయ పక్షాలుగా మద్దతుగా ఉంటామని భవిష్యత్తు పోరాటాలలో పాల్గొని ప్రభుత్వం స్పందించేంతవరకు మీ వెనక ఉండి పోరాటంలో భాగస్వాములు అవుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు పసుల యెబెల్, కౌన్సిలర్స్ వంకుడోత్ అనిత, కమలమ్మ నీల యాదగిరి లు పాల్గొని మద్దతు తెలిపారు.

పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

నవతెలంగాణ-పాలకుర్తి

పేద కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుచున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తున్న కన్నెబోయిన రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లిసునీల్ మహాజన్, మామిండ్ల యాకయ్య, కత్తుల నరేష్, పసులాది ప్రశాంత్, గాయల హరీష్, యాటాల ప్రేమ్ జిత్, మతుడి కుటుంబ సభ్యులు ఎల్లమ్మ, అనిత, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని నెల్లుట్ల గ్రామంలో ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు ఇమజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మెడికల్ కాలేజీ విద్యార్థులు సందర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పావని ఆధ్వర్యంలో వన్‌ఇయర్ పూర్తి చేసుకున్న కాలేజీ విద్యార్థులు నేషనల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా పీహెచ్‌సీని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ, వైద్య సిబ్బంది, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగన్నగౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



కేజీకేఎస్ 67వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 30న జనగామలో నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేసేందుకు కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని దర్దేపల్లి, మల్లంపల్లి గ్రామాలను సందర్శించి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ కల్లుగీత కార్మికులకు కరపత్రాలను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ వృత్తినినమ్ముకుని జీవిస్తున్న అర్హులైన గీత కార్మికులందరికీ కాటమయ్య కిట్లను పంపిణీచేయాలని, ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలతోపాటు సహజంగా మరణించే గీతా కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్‌ను తొలగించి టాడీ కార్పొరేషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు అందించాలన్నారు.

ప్రమాదంలో గాయపడి శాశ్వత వికలాంగులుగా ఉన్న గీత కార్మికులందరికీ రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడిన గీత కార్మికులకు లక్ష ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులను నివారించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన గర్వాంధుల వీరస్వామి ప్రమాదంలో గాయపడటతో ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు బండి కొండయ్య సోషల్ మీడియా ఇన్చార్జి గూడ రవీందర్, మండల ఉపాధ్యక్షులు కమ్మగాని పరశురాములు, మండల కమిటీ సభ్యులు కమ్మగాని దామోదర్, బండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
ఆదివారం నవంబర్ 24, 2024
www.navatelangana.com



టీఎస్ యూటీఎఫ్ 5వ మహాసభలు జయప్రదం చేయండి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ

నవతెలంగాణ-కురవి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా 5వ మహాసభ డిసెంబర్ 1న కురవి మండలం కేంద్రంలోని వీరాభద్ర ఫంక్షన్ హాల్‌లో జరుగుతాయని జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకష్ణ అన్నారు. ఎం.ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కురవి మండల మహాసభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కురవిలో నిర్వహించే జిల్లా మహాసభలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యలపై, విద్యారంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహాసభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని అమలు చేయొద్దని, ప్రమోషన్, బదిలీలలో టెక్నీకల్ సమస్యలతో నష్టపోయిన వారికీ వెంటనే న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న 5 డీఏ లలో ఒకటి మాత్రమే ప్రకటించడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందని, కనీసం 3 డీఏ లైన ప్రకటించాలన్నారు.. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెనుశాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317లో స్థానికత కోల్పోయిన వారిని కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే వారిని వారి స్థానిక జిల్లాకు బదిలీ చేయాలనీ, కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే.యాకూబ్ జిల్లా కార్యదర్శి పి.మంజుల జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు హరినాయక్, మండల ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ ఉపాధ్యక్షులు ఎస్.శైలజ కార్యదర్శులు సిహెచ్.ప్రదీప్ పి.మాధవి, ఆర్.సురేష్ ఆడిటర్ బాబు ఎస్.కె సలీం, రమ్య, బాలరాజు, వరప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక ఉపాధి వర్గాల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి

తహసీల్దార్‌కు మెమోరాండం అందజేత



నవతెలంగాణ-చిన్నగూడూరు

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కార్మిక రైతు, వ్యతిరేక బిల్లును వెంటనే నిలుపుదల చేయాలని శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్‌కు కార్మిక, కర్షక, ఉపాధి కూలీల సంఘం జాయింట్ కమిటీ సీఐటీయూ, ఎఐఎడబ్ల్యూయూ, ఎఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు గునిగంటి మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను స్వస్తి పలకాలని హెచ్చరించారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరల పెరుగుదల దష్ట్యా కార్మిక, కర్షకులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కనీస వేతనాలు అమలుపరిచి, పింఛన్లు పదివేలు ప్రకటించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి శాశ్వత ప్రాతిపదికన నియామకాలు జరిపి ఉపాధి లేని వర్గాలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు రూ.200 నుండి రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు. పండిన పంటకు కేంద్ర ప్రభుత్వమే ధర కల్పించి రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక, ఉపాధి జాయింట్ కమిటీ సభ్యులు షేక్ రహీం భాషా, కందే విజేందర్, జింక వీరప్పయ్య, నామ రాజు, అభి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



:రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నాను జయప్రదం చేయాలని వామ పక్ష రైతు, కార్మిక సం ఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ లోని రైతు విశ్రాంతి భవనంలో కార్మిక, రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఉరి తాళ్లు బిగించే విధంగా, రైతును తన భూమిలో తానే కూలిగా మారే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను తయారు చేసిందని, ఈ చట్టాల వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో నిర్వహించడంతోపాటు, దేశ రాజధాని సరిహద్దుల్లో లక్షలాదిమంది రైతులు విరోచితంగా పోరాటం చేయడం జరిగిందని, ఆ సందర్భంగా అనేక కుట్ర కేసులు దాడులను బిజెపి ప్రభుత్వం చేయించినా కూడా అదరకుండా, బెదరకుండా రైతులు అక్కడే ఉండి సమరశీల ఉద్యమాలు నిర్వహించడం వలన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రద్దు చేస్తామని మాట ఇచ్చిందని కానీ నేటికీ రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 26న జరిగే నిరసన ధర్నాను జయప్రదం చేయుటకై అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు మేక వీరన్న, ఆవుల కట్టయ్య, రేషపల్లి నవీన్, చొప్పరి శేఖర్, కంచ వెంకన్న, శివారపు శ్రీధర్, కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, గోడిశాల వెంకన్న, నీరుటి జలంధర్, మంద భాస్కర్, జల్లె జయరాజ్, బట్టు నాగేశ్వరరావు, బొమ్మన బోయిన ఎల్లయ్య, వేల్పుల వెంకన్న, అంగోత్ మంగీలాల్, వడ్డబోయిన లక్ష్మీనరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో..

నవతెలంగాణ-గార్ల:



ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాద బిజెపి పార్టీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధా నాలను ప్రతి ఘటిం చాలని ఎస్కేఎం నాయ కులు కందునూరి శ్రీని వాస్, జడ సత్యనారాయణ, కట్టెబోయిన శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్‌లు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక జేఏసీ పిలుపు లో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో శనివారం రాస్తారోకో నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి నేడు ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించడానికి ప్రయత్నిస్తుందని ఈ మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అధికారంలోకి వచ్చే ముందు రైతుల పంటలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రైతు భరోసా, భీమా సౌకర్యం కల్పించకుండా కార్పొరేట్ శక్తులకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసిందన్నారు. అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి మద్దతు ధర ఇవ్వాలని, గ్యారెంటీ చట్టం చేసి, చట్టబద్ధంగా కొనుగోలు చేయాలని, డాక్టర్ స్వామినాథన్ సూచనలను తక్షణమే అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరించే ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణ కోసం, బిజెపి తీరుతో ప్రమాదంలో పడిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి భవిష్యత్తులో కార్మిక సంఘాలు నిర్వహించే పోరాటాలలో ప్రజలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల సత్యవతి, జి.సత్రు, జె వెంకన్న, కె. ఈశ్వరలింగం, ఎ.వెంకన్న, వి. వెంకటేశ్వర్లు, ఎ.రామకృష్ణ, శంకర్,గణేష్, హరి, బి.లోకేశ్వరరావు, ఎస్.నాగరాజు, ఎం.నాగమణి మాన్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవో రవీందర్ రెడ్డిని సన్మానించిన ఎస్‌టీయూ నాయకులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఎ.రవీందర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారంఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు నూతన డీఈవోను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న పాఠశాలలో నెలకొన్న విద్యారంగ సమస్యలన్నింటిని చర్చించామని తెలిపారు. సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని డీఈవోకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యా రంగంలో అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ యాకూబ్ రెడ్డి, కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతల, మండల ప్రధాన కార్యదర్శి జి శ్రీను, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రూ.500 బోనస్ ను రైతులు ఉపయోగించుకోవాలి...!

వీరారంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన రైతులకు రూ.500 బోనస్ అందుతుందని, రైతులు దీనిని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతు రుణమాఫీ రూ.18 వేల



కోట్లు 20 లక్షల మంది రైతులకు చేరిందని తెలిపారు. అట్లాగే రూ.13 కోట్లు మరికొంతమంది రైతుల ఖాతాల్లో వేయవలసి ఉందని, త్వరలో వేస్తామని వెల్లడించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. అంతేగాక ఇటీవల కాలంలో వరంగల్ నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కుల గణన సర్వే పూర్తికాగానే ప్రజలకు సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుందన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇండ్లు ఈనెల చివరి నాటికి ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అర్హులైన పేదలకు ముందుగా ఇండ్లు ఇవ్వాలని, కార్యకర్తలకు రెండో దశలో ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని సక్రమంగా నడపటానికి కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్‌రెడ్డి, డి.సైదులు, ఏడీఏ ఎస్.విజయచంద్ర, వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్, కాంగ్రెస్ నాయకులు విజయ్, చిన్ని, బోర గంగయ్య, సత్యనారాయణ, వీరస్వామి, పవన్, దితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు:

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు జయ్యారం, గుండంరాజ్ పెళ్లి, విషంపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యాదగిరిరెడ్డి, ఏపీఎం పాపయ్య, ఏవో భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బిక్కు నాయక్, మురళీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, ఆయిల్ ఫామ్ అడ్వయిజర్ కమిటీ మెంబర్ కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు భత్తెం రమేష్, దొంగరి నరసయ్య, శ్రీను, కృష్ణయ్య యాకూబ్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ

జనవరిలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య దిశనిర్దేశం చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒక్క సంవత్సరం అవుతున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని విమర్శించారు. హామీలు అమలు చేయకపోతే సీపీఐ(ఎం) పార్టీ పక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. మండలంలో గ్రామాలలో సమస్యలు తిష్ట వేసినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని సర్వే పేరుతో కాలం గడుపుతున్నారనిన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలో 48 గ్రామపంచాయతీలలో సమగ్ర సర్వే నిర్వహించాలని భావించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సర్వే ద్వారా ప్రజలు, వ్యవసాయ కూలీలు, రైతులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం



స్పందించకపోతే సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల కమిటీ సభ్యులు భాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత, కాందాల రమేష్, కొండా ఉప్పలయ్య, గుండెపుడి, అబ్బాయి పాలెం, తాళ్ల ఉకల్లు, ఎల్లంపేట, మరిపెడ (బంగ్లా), తదితర గ్రామాలకు చెందిన శాఖ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి



సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

ఈనెల 25, 26న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కురవి

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం కురవి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కడియం సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంభనను తాకట్టు పెడుతుందని, జాతీయ సహజ వనరులను, సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు తెగ నమ్ముతుందని విమర్శించారు. అనేక త్యాగాలు, రక్తతర్పణంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చి సమ్మె హక్కును కాలరాస్తూ, పన్నెండు గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను విస్మరించిందని, పంటలకు గిట్టుబాటు ధరలు అమలు చేయడం లేదని తెలిపారు. రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 25న మండల కేంద్రంలో, 26 జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల జిల్లా, మండల నాయకులు మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, పోతుగంటి మల్లయ్య, సామ పాపయ్య, ఎస్కే.మల్సూర్, కట్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు కార్మిక హక్కులను తాకట్టు పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



ఈనెల 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

మోటార్ సైకిల్ ర్యాలీ, ధర్నా

నవతెలంగాణ-బయ్యారం:

రైతు, కార్మిక హక్కులను హరించి వేస్తూ మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక నూతన చట్టాలను తీసుకొస్తూ కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా పనిచేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నల్ల చట్టాలు తీసుకురావడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ, తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, ఎపీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న చంద్రన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మండా రాజన్న, ఎఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సనప పుమ్మయ్య, ఎఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, టీఐసీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్కే.మదార్, జిల్లా కోశాధికారి దొడ్డి తిరుమలేష్, జిల్లా నాయకులు రాసమల్ల ఉప్పలయ్యలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తామని, పంటకు ఎంఎస్‌పీ చట్టం చేస్తామని, పార్లమెంట్‌లో ప్రకటించి మూడు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు. సాక్షాత్తు పార్లమెంట్‌లో రద్దు చేస్తామని ప్రకటించి రద్దు చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని, 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసిందని వారు విమర్శించారు. కార్మిక చట్టాల సవరణ పెట్టుబడిదారులకు, పరిశ్రమల యజమానులకు ఉపయోగపడేదే తప్ప కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని, తక్షణమే నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని, రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ కొందరికే చేసిందని, మాఫీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోళ్లపాడు చెరువు ద్వారా బయ్యారం చెరువుకి అనుసంధానం చేయాలని, కనీసపు మద్దతు ధర చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 26 వ తేదీన జిల్లా కేంద్రాలలో దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక, రైతాంగ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు రామగిరి భిక్షం, ఐఎఫ్‌టీయూ నాయకులు నేతకాని రాకేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, ఎపీకేఎస్ రాష్ట్ర జగ్గన్న, టీయూసీఐ జిల్లా నాయకులు పూర్ణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కళింగ రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, మెరుగు మల్ల శంకర్, ఎఐకేఎంఎస్ మండల అధ్యక్షులు తోకల వెంకన్న, నాయకులు యాకన్న, తుడుం వీరభద్రం, రామచంద్రు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి

ముడుపుగల్ ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫాక్ నామ్స్‌ను అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాశ్చర్ ఆధారంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ కె.వీర బ్రహ్మచారి అన్నారు. శనివారం మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల ప్రకారం ఫాక్ నామ్స్ అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాశ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే బాగుంటుందని, అందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకేంద్రం నుండి కొనుగోళ్లు చేసిన ఆరు లారీల ధాన్యాన్ని



తరలించడం జరిగిందని, రైతులు పూర్తిగా నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని, రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈతనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట డీఎస్‌వో ప్రేమ్ కుమార్, ఏపీఎం తదితరులు ఉన్నారు.



అత్యధిక కన్విక్షన్ రేట్‌గా మహబూబాబాద్

గంజాయి కేసులో 11 కన్విక్షన్స్.. 39 మందికి జైలు శిక్ష..

డీజీపీ చేతుల మీదుగా రివార్డ్స్ ప్రధానం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళాలో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లాకు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమీదిగా రివార్డ్స్ అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయమన్నారు. ఒక కేసులో దోషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుందన్నారు. గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది, అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్సై సతీష్, బయ్యారం ఎస్సై తిరుపలు తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా రివార్డ్స్ అందుకున్నారు.

సైనికుని తండ్రికి అంతిమ వీడ్కోలు..

మిత్రులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధుల నివాళి..



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని ఒక మారుమూల గ్రామంలో రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలకు ఎదురుండి తనకున్న ఐదుగురి సంతానంలో అందరు ప్రయోజకులవ్వాలని అనుకున్నాడు. చదువులు చదివించి సంపాదనే ధ్యేయమని క ఈ రోజుల్లో ఆ తండ్రి మాత్రం తన కుమారుడిని తను పుట్టిన గడ్డకు సేవ చేయాలని, దేశసేవే లక్ష్యంగా దేశ సేవకు భారత సైనిక పోలీస్ సైన్యంలో చేర్పించి, భారతదేశానికి సేవ చేసే వీరున్ని కన్న తండ్రి మారుమూల గొల్లగూడెంలో చెమటోడ్చి కష్టించి పని చేసి తన కుమారులను ప్రయోజకులను చేసిన తండ్రి జటంగి భిక్షం మండల కేంద్రంలో శుక్రవారం మరణించాడు. వీరి అంతిమ వీడ్కోలును కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయుల మధ్య సాగింది .జై జవాన్ జై కిసాన్ అన్నట్టుగా, జవాన్ తండ్రి మృతి చెందడంతో కడసారి చూసేందుకు ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కన్నీటి సంద్రం నడుమ ఆయనకు వీడ్కోలు పలికారు. భారత సైన్యంలో చేరి విధులు నిర్వహిస్తున్న భారత సైనికుడు జటంగి సౌనయ్య తండ్రి మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన తన మిత్రులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అధ్యక్షులు చిల్లా నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న,కొండ వెంకన్న, తన కుటుంబ సభ్యులతోకలిసి నివాళులర్పించారు.

గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలలో గల గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు డిసెంబర్ మాసంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, కావున జిల్లాలోని ఆసక్తి గల గిరిజన వర్కింగ్ జర్నలిస్టులు శిక్షణా తరగతులకు హాజరుకావడానికి తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాలలో నమోదు చేయించుకోవాల్సిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం ఎంపీడీవో భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సదుపాయాల గురించి పాఠశాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలో మౌలిక వసతుల గురించి ప్రిన్సిపాల్ తిరుపతి ఎంపీడీవోకు వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు ఒక గోల్‌తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం భోజనాన్ని పెట్టాలన్నారు. భోజనం నాణ్యతా లేకుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

ఆదివారం నవంబర్ 24, 2024

కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో క్విజ్ పోటీలు

నవతెలంగాణ-తాడ్వాయి



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు శనివారం కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యా యులు బాణాల సుధాకర్ ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రధానో పాధ్యా యులు సక్రూ నాయక్ విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులకు సమయపాలనపై సరైన స్పష్టత వస్తుందన్నారు. క్విజ్ పోటీల ద్వారా తమ వ్యక్తిత్వాన్ని తాము మెరుగుపరచుకోవడానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్‌లాల్, సుతారి పాపారావు, కోడూరి సమ్మయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కర్కపల్లి, గణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఎస్సీ బాయ్స్ హాస్టల్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్‌ను శనివారం తహసిల్దార్ సత్య నారాయణ స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. వివరాలన్నీ సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేయాలన్నారు. అనంతరం హాస్టల్ తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని తప్పకుండా ప్రతి నెల డాక్టర్లచే వైద్య పరీక్షలు చెపించాలని తెలిపారు. అనంతరం రిజిష్టర్లను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో ఎడ్లపల్లి మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ పూర్ణచందర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి సీహెచ్ వైష్ణవి, 9వ తరగతి విద్యార్థి మానస్వీని, 8వ తరగతి విద్యార్థి వీ హనీ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లుగా తెలిపారు.

దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ సెంటర్‌లో తెలంగాణ తొలి అమరుడు, యాదవ జాతి ముద్దుబిడ్డ దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకుడు బోయిని రాజయ్యయాదవ్ శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లుగా రాజయ్య తెలిపారు.

ఫ్రోబెల్ హైస్కూల్లో ఫ్యాన్సీ డే వేడుకలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్‌లో శనివారం ఫ్యాన్సీ డే వేడు కలను ఘనంగా జరుపుకున్నారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ పిల్లలు ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి ఆటలు పాటలు డ్యాన్స్‌లతో అట్టహాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకోవడం వల్ల వాళ్లు పండుగ వాతావరణంలా ఉందన్నారు. పిల్లల్లో కొత్తదనం ఆనందం ఉట్టిపడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్స్ టీచర్స్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో సామూహిక దీపోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని శ్రీ కాలేశ్వరం దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ప్రకారం కార్తీకమాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించుట నిర్వహించబడుతుందని, అందులో భాగంగా శనివారం సాయంత్రం శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కాళేశ్వరం గ్రామస్తులు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు భక్తులచే సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా అందజేశారు. పాల్గొన్న మహిళా భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ఆలయ అర్చకులు సిబ్బంది అందజేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాడగాని బుచ్చమ్మ కుటుంబ సభ్యులను శనివారం భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్‌రెడ్డి పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలు సుకుని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, నాయకులు ఎర్రబాటి శివకృష్ణ, కౌడగాని రాకేష్, రేగొండ ఉమ్మడి మండల ఉపాధ్యక్షులు బొట్ల సుమన్, ఎర్ర రాకేష్‌రెడ్డి, చల్లా విక్రమ్, నేరెళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని మందలోరి పల్లెలో మందల రాజిరెడ్డి తల్లి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోర్ రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు చెవ్వ శేషగిరి, రేగొండ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, సంపత్‌రావు, తిరుపతిరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్‌గాలిఫ్, నాయకులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థుల భోజనం పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్లో శనివారం ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు సందర్శించి హాస్టల్లో ఉన్న విద్యార్థినులను పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి, భోజనంలో అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ముఖ్యంగా ఆరోగ్య సమస్యపై జాగ్రత్తగా ఉండాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు.

అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలి

స్వచ్ఛంద సంస్థలు మారుమూల గ్రామాలకు తరలి రావాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని, స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు తరలివచ్చి గ్రామీణ అభివృద్ధిలో తోడ్పడాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలోని లక్నవరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి నిర్మాణ్ సంస్థ నేతృత్వంలో జిల్లాకు విచ్చేసిన 50కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల బృందం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంతరాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలని, స్వచ్ఛంద సంస్థలు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనేక స్వచ్ఛంద సంస్థలు కేవలం నగరాల చుట్టూ ఉన్న ప్రాంతాల అభివృద్ధి వైపే మొగ్గు చూపుతున్నారని, నిజానికి స్వచ్ఛంద సంస్థల అవసరం ములుగు జిల్లా లాంటి మారుమూల ప్రాంతాలకు ఎంతో అవసరం ఉందన్నారు. ఒకొక్క సంస్థ ఒక గ్రామానికి దత్తత తీసుకొని సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి సీతక్క చొరవతో మల్టీ నేషనల్ కంపెనీలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముందుకు వచ్చాయని, స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో స్వచ్ఛంద సంస్థలకు అర్థమయ్యే రీతిలో వివరించడం ద్వారా వాటి ఆచరణ అమలు కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు పరిశీలించిన, గ్రామాల అభివృద్ధికి



దోహదపడతాయని పేర్కొన్నారు.నిర్మాన్ సంస్థ సి ఈ ఓ మయూర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి ప్రత్యేక శ్రద్ధతో అనేక స్వచ్ఛంద సంస్థలను గ్రామీణ ప్రాంతాలకు తరలిరావాలని, వారి సేవలు గిరిజన ప్రాంతాలకు ఎంతో అవసరం ఉందని గుర్తించి, మాలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆహ్వానం అందించారని తెలిపారు. దీనిలో భాగంగానే అనేక స్వచ్ఛంద సంస్థలు రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్బీనగర్, మాన్య తండా రాంనగర్ హబిటేషన్లలో పరిశీలించి, ఒక అధ్యయనం చేసి ఇక్కడ స్థానిక యువతకు మహిళలకు ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా పాఠశాలలలో మౌలిక సదుపాయాలు స్థానిక యువతకు నైపుణ్యం శిక్షణ తరగతులు అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు గోవిందరావుపేట మండలంలోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, పరిదిలోని ఎల్ బి నగర్, మాన్య తండాలలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో కలసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కల్పించాల్సిన సౌకర్యాలను గ్రామస్తులు అర్జీల ద్వారా తెలిపారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు గ్రామములలోనీ వీధులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్మాన్ సంస్థ, ఇతర కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, తహసిల్దార్ సజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలి

ప్రజాపాలన కళాయాత్ర ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని, ఇచ్చిన హామీలలో ఇప్పటికే ఐదు పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని, మరో రెండు గ్యారెంటీ త్వరలో అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై రెండు బృందాల కళాకారులు గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ వివరాలను తెలియజేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో కళాకారులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్‌సిలిండర్ అందజేత, పది లక్షల రూపాయల లోపు ఆరోగ్యశ్రీ పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని, మరో రెండు పథకాలు అయినా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు.గత పాలకులు పదేండ్లలో 21లక్షల మంది రైతులకు 16వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 13లక్షల మంది రైతులకు 18వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. డిసెంబర్ 9వ తేదీలోగా మిగిలిన రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నారు. ఆరైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి రూ.500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, పది నెలల కాలంలోనే 53 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని రానున్న వారం రోజుల్లో మరో తొమ్మిది వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ మోసం

కోనంపేటలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే

గ్యారెంటీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహముత్తారం.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తామని చెప్పి మోసం చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం మహాముత్తారం మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నా యంటూ



ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ కోసం కోట్లు వెచ్చించి భారీ బహిరంగసభ ఏర్పాటు చేసి పత్రాలు పంపిణీ చేశారే కానీ, ఏడాది గడుస్తున్నా ఇంటి స్థలాలు, రూ.5లక్షలు ఒక్కరికి మంజూరీ చేయ లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తూనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ ఏమీ చేయలేందంటూ విషప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మహాముత్తారం మండలం కోనంపేట గ్రామంలో ఎస్సీలు, ఎస్టీలకు 78డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరీ చేసి 73ఇండ్లుపూర్తి చేసి ఇచ్చామన్నారు. హైదరాబాద్ నుంచి 500కిలోమీటర్ల దూరంలోని ఓ మారుమూల మండలంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌దేనన్నారు. అధికారం కోసం ఆరు గ్యారెంటీ పథకాలు చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామని హామీలు ఇచ్చారని, ఏడాది కావస్తున్నా ఒక్క పథకం అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. అనంతరం కాటారం, మహముత్తారం మండలాల్లో పలువురు మృతల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం

ఆయుర్వేదిక్ డాక్టర్ సదానందం

నవతెలంగాణ-గణపురం

మానసికోల్లాసానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని ధర్మారావుపేట ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సదానందం అన్నారు. శనివారం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో యోగ కేంద్రాలను ప్రారం భించారు.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ఆయుస్మాన్ భారత్‌లో భాగంగా జిల్లలో మెదటి విడతలో 8యోగా సెంటర్లు వచ్చాయన్నారు. ఇందులో ధర్మారావుపేట సెంటర్ ఒకటన్నారు. ఈ సెంటర్లో పురుషుల విభాగానికి పూజరి విజయభాస్కర్, మహిళా విభాగానికి వసంత యోగా మాస్టర్లుగా ప్రభుత్వం నియమించిందన్నారు. మానసిక, శారీరక మానసిక రుగ్మాతలతో ఇబ్బందులు పడుతున్న వారికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆకుల సుభాష్, వాల నర్సింగరావు, ఆకుల రవీందర్, పోతుల విజేందర్ ఆకుల సదానందం దామోదర్, జలపారపు సాయిలు, దూలం శంకర్, గండు శ్రీధర్, శ్రీనివాస్, బెనికి రాజు, పాలకుర్తి సుభాష్, గంపల వేణు, గందె ప్రకాష్, పూజరి బాబు, కటకం స్వామి, సింగం రాజవీరు, బొల్లం రాజమౌళి, కుమార్, బాపూజీ. తదితరులు పాల్గొన్నారు.



పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన అమ్మ కొమురయ్య (75)అనే వద్ధుడు శనివారం గణపురం బస్టాండ్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పురుగుల మందు తాగిన కొమురయ్య బస్టాండ్‌లో వచ్చి కూర్చున్నాడు. అప్పటికే అపస్మారస్థితికి వెళ్లడంతో చుట్టుపక్కల ఉన్నవారు గమనించి 108కు సమాచారం అందించారు.దీంతో 108వాహనంలో భూపాలపల్లి 100పడక ఆసుపత్రి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

లోక్‌సభ ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ ఘన విజయం

నవ తెలంగాణ-టేకుమట్ల

లోక్‌సభ ఉప ఎన్నికల్లో వయనాడు నుండి పోటీ చేసి ప్రత్యర్థిపై 4లక్షల మెజారిటీతో ప్రియాంకగాంధీ ఘనవిజయం సాధించడం పట్ల టేకుమట్ల కాంగ్రెస్ మండల నాయకులు, జిల్లా నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రియాంకగాంధీ పార్లమెంట్లో తొలిసారి వయానాడ్‌పై గళం వినిపించబోతున్నందున హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

కాళేశ్వరంలో రామగుండం సీపీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

రామగుండం సిపి శ్రీనివాసులు శనివారం కాళేశ్వరాలయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారికి అభిషేకం చేశారు. శ్రీపార్వతిదేవి అమ్మవారి దర్శనం అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

ఈ నెల 28న స్ట్రక్చర్ మీటింగ్

- గేట్ మీటింగ్‌లో బ్రాంచ్ కార్యదర్శి రమేష్

- ఏఐటియుసి హయాంలో పునః ప్రారంభం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగిన పదేండ్లలో స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించలేదని, ఇప్పుడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పునః ప్రారంభించబడుతున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1 ఇంక్లైన్ గని ఆవరణలో ఫిట్ సెక్రెటరీ ఏ. సదయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా మోట పలుకుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న స్ట్రక్చర్ మీటింగు నిర్వహించడం జరుగుతుందని, ఈ మీటింగులో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలపై చర్చించి, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ ఇచ్చిన హామీల పరిష్కారానికి, కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గంగసరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘనంగా ఎన్సీసి డే ఉత్సవాలు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగళి విజయపాల్‌రెడ్డి, ఎన్సీసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో శనివారం ఎన్‌సిసి డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధా నో పాధ్యాయులు, ఎన్సీసి అధికారి మాట్లా డారు. ఈ నెల 22 నుండి 24వరకు ఎన్సీసి డే ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో నేషనల్ క్యాడెట్ క్రాప్స్ డే, నవంబర్ 4వ ఆదివారం జరుపుకుంటారని తెలిపారు. ఎన్‌సీసీ వ్యక్తిగత వద్ధికి, నైపుణ్య అభివద్ధికి అవకాశాలను అందిస్తూ జట్టు కృషికి క్రమశిక్షణ సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందిస్తుందన్నారు. అ సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్, లలిత, పద్మ విజయ భాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.



మంత్రి పొంగులేటిని కలిసిన విజయభాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ రెవెన్యూ, గహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని ఆకినెపలి, మల్లారం గ్రామానికి చెందిన వినయ్ కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపాడు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి, పూల బొకే మంత్రి పొంగులేటికి విజయభాస్కర్‌రెడ్డి బహుకరించినట్లు వెల్లడించాడు. ప్రజాపాలనలో ఏడాది పాటు విజయవంతంగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో ములుగు జిల్లాను మారుమూల గ్రామాల నుంచి అభివద్ధి పథంలో నిలపాలని కోరినట్లు విజయభాస్కర్‌రెడ్డి తెలిపాడు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు మైత్రి వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.



మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బోడెబోయిన రాంబాబు అనారోగ్యంతో మరణించాడు. కాగా విషయం తెలుసుకున్న అతని మిత్రులు టివి హిదాయతుల్లా, కోరం శ్రీనివాస్, బిక్షపతి, అజయ్ తమతో పాటు 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రుల ద్వారా రూ.28000 వేల నగదును సేకరించారు. శనివారం రాంబాబు దశదిన కర్మలకు హాజరై అతని భార్య విజయ కూతురు పుణ్యశ్రీకి వారు సేకరించిన 28వేల రూపాయల నగదును అందజేశారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో శనివారం తెలంగాణ సాంస్కతిక సారథి గోల్కొండ బుచ్చన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కళాజాత నిర్వహించారు. సంవత్సర కాలంలో ప్రజలకు చేరువైన చేరనున్న అభివద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ ఆయా పథకాల గురించి వివరించారు. కళాజాతలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం చిన్న బోయినపల్లి రామన్నగూడెం గ్రామాల్లో కూడా కళాజాతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాబంద నాయకులు ఈర్లసాగర్ రామంచ సురేష్ రేలా కుమార్ భాస్కర్ కామెరదీపక్ మొగిలిచర్ల రాము భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన మంత్రి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంంలోని కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ అరెం లచ్చు పటేల్ గారి నూతన గృహ ప్రవేశం, వారి కూతుర్లు కర్ణ వేదన శుభకార్యానికి శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి ఆశీర్వదించారు. రితికా పటేల్, లక్ష్మణ దీదికా పటేల్ ఆయురారోగ్యాలతో ఎదిగి, మంచి ఉన్నతమైన విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, కన్నయిగూడెం మాజీ జెడ్పిటిసి గాంధీ, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మాజీ సర్పంచ్ ముజఫర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, యాదగిరి గుట్ట రెడ్డి సంఘం అధ్యక్షులు రాంరెడ్డి, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, జిల్లా నాయకులు మండల నాయకులు గంట సాయిరెడ్డి, దాసరి శివానంద్ పాల్గొన్నారు.



ఉచిత కాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష

నవతెలంగాణ-ములుగు



ఎటునాగారంలో ఆదివారం నిర్వహించనున్నఉచిత కాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వినియోగించుకోవాలనీ జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష తెలిపారు.జిల్లా సంక్షేమాధికారి కార్యా లయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తెలంగాణ ప్రభుత్వానికి ఆడబిడ్డలుగా భావించి తెలంగాణా రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా ములుగు జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఉచిత కాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుటకు ప్రత్యేక శిబిరాన్ని మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ సహకారంతో గ్రేస్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ములుగులో విజయవంతంగా కార్యక్రమం జరిగిందని తెలిపారు.

'చెరుకూర్ హర్షిణి' విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

విచారణ జరిపి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్

నవతెలంగాణ-ములుగు



వాజేడు మండలం చెరు కూర్ హర్షిణి విద్యాలయం ప్రవేట్ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం అశోక్ మాట్లాడుతూ ములుగు జిల్లా వాజేడు మండలలో చేరుకూర్ హార్షిణి విద్యాలయం కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారనీ, కాంపౌండ్‌వాల్,ఫ్యాన్‌లు, బాత్ రూములు, మినరల్ వాటర్ లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ

జయశంకర్

భూపాలపల్లి-ములుగు

ఆదివారం నవంబర్ 24, 2024

www.navatelangana.com

సబ్-జూనియర్ అథ్లెటిక్స్ విభాగంలో నిర్మల స్కూల్ ప్రతిభ

నవతెలంగాణ-గార్ల



మానుకోట జిల్లా లో రెండు రోజుల క్రితం జరిగిన సబ్-జూనియర్ అథ్లెటిక్స్ విభాగంలో మండల కేంద్రంలోని నిర్మల స్కూల్ కు చెందిన మర్రిగూడెం కు చెందిన ధావన్ నాయక్,సిద్ధి వినాయక్ లు ప్రతిభ ను కనబరిచి ప్రథమ స్థానం సాధించగా శనివారం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జర్లీన్ అధ్వర్యంలో అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని,విద్యార్థులకు చదువు తో పాటు, క్రీడ లను ప్రోత్సహించడానికి తమ పాఠశాల అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. చిన్న వయసులోనే సబ్-జూనియర్ అథ్లెటిక్స్ విభాగంలో జిల్లా లో ప్రథమ స్థానం సాధించిన బాలురు లు మరింత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ను అభినందనలు తెలిపిన వారిలో పి ఈ టి శేఖర్,ఉపాధ్యాయులు ఉన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలలోని లెంకలగడ్డ, పెద్దంపేట గ్రామాల శివారులో శనివారం ఎస్సై పలిమెల తమాషారెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. పలు వాహనాలను ఆపి తనిఖీ చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో నిరంతర పర్యవేక్షణ, అప్రమత్తతతో కూడిన తనిఖీలు సర్వసాదారణం అని తెలిపారు. పలిమెల నుండి మహదేవ్‌పూర్ వెళ్ళ రహదారి వెంబడి బ్రిడ్జిలు, కల్వర్టుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎస్సై వెంట సివిల్, టీజీఎస్పీ సిబ్బంది ఉన్నారు.



ఓటరు నమోదును పరిశీలించిన తహసిల్దార్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్, గణపురం గ్రామాలలో శనివారం ప్రత్యేక ఓటర్ నమోదు, సవరణ, తొలగింపు, కేంద్రాలను తాహసిల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి పరిశీలించారు. 18ఏండ్లు నిండిన యువతి యువకులను గుర్తించి ఫారం-06ద్వారా తప్పనిసరిగా ఓటరు నమోదు చేయాలన్నారు, తప్పులు ఉన్నట్లయితే ఫారం-08 ద్వారా, మరణించిన వారిని, డబుల్ ఓటర్లను గుర్తించి ఫారం-07 ద్వారా తొలగించేందుకు సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎండీ రహమత్ పాషా, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కన్వీనర్ నీర్ల ప్రభాకర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం సమితి ఆధ్వర్యంలో శనివారం బొమ్మపూర్‌లో గ్రామ కన్వీనర్‌గా ముల్కల ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొమ్మపూర్ గ్రామ కో-కన్వీనర్లుగా గోశిక నాగేష్, అరిగెల సతీష్, గోషిక తిరుపతి, గుండు నాగరాజు, మాదరి రాజు, కొప్పుల విష్ణు, మేకల వెంకటి, గోశిక రవీందర్‌లను ఎన్ను కున్నట్టు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో-కన్వీనర్ బుర్రి శివరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శివరాజు మాట్లాడుతూ డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనకు బొమ్మపూర్ గ్రామం నుండి మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాలల సింహ గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కో కన్వీనర్లు మాదరి మధు, లేళ్ల చంద్రయ్య, కొత్తూరు రవి, మంచినీళ్ల రాజబాపు తదితరులు పాల్గొన్నారు. ఎల్కేశ్వరం గ్రామంలో కన్వీనర్‌గా పల్లె రాజును, కో-కన్వీనర్లుగా తలారి బుచ్చయ్య, కోల సురేందర్, గద్ద రాజయ్య, శ్రీకాంత్, కోల రవీందర్, కోల రాజయ్య, చకినాల నీలయ్య, గోక సంపత్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సభ్యులు కోల శంకరమ్మ, పల్లె రాజక్క, కోల శ్రీలత, కోల రాజమణి పాల్గొన్నారు.

స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శని, ఆదివారం స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని బిఎల్ఓ లను ఆదేశించడంతో శనివారం ఫారం 6 ద్వారా 10 మంది కొత్తగా ఓటర్ నమోదు కార్యక్రమం చేసుకున్నారని తాసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రఘు తెలిపారు.

రహదారులే కల్లాలు..?

రైతులకు తప్పని అవస్థలు

నామమాత్రంగా ఎండు కల్లాల నిర్మాణాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలవ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. వడ్లను ఆరబెట్టేందుకు సరైన సౌకర్యాలు లేక రైతులు అవస్థలు తప్పడం లేదు. ప్రధానంగా కల్లాలు లేకపోవడంతో రహదారులకు ఇరువైపులా, కల్వర్టులపై, మైదాన ప్రదేశాల్లో ఆరబోసుకుని వాటి రక్షణకు నానా తంటాలు పడుతున్నారు. రోడ్ల పక్కన నిల్వ చేసిన వడ్ల రాశుల కారణంగా రాత్రివేళ తరచూ ప్రమాదాలు జరిగిన ఘటనలూ ఉన్నాయి. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒక్కరూ మత్యువాత పడగా మరొక్కరూ తీవ్రంగా గాయపడ్డ సంగతి విధితమే.

జాబ్ కార్డులు ఉన్నవారికి...

రైతుల అవస్థలను దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో కల్లాల నిర్మాణాలకు అవకాశం ఇచ్చింది. దీంతో మండలంలో 34 కల్లాలను రూ.15.30.000 లక్షలతో నిర్మించారు. కొద్దిమంది మాత్రమే వినియోగించుకోవడం గమనార్హం.



అప్పట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేని కారణంగా రెండేళ్లుగా పథకం నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వం 2019-2020లో మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి జాబ్ కార్డులు ఉన్న రైతులు కల్లాలు నిర్మించుకునేలా నిబంధన విధించింది. ఒక్కో కళ్ళం నిర్మాణానికి సామగ్రి తరలించే దూరం, కూలీల ఖర్చు ప్రకారం రూ.45,366 అంచనా వ్యయంగా నిర్ణయించింది. ఈ నిబంధనతో చాలా మంది నిర్మాణాలను చేసుకో లేని పరిస్థితి నెలకొంది.

పునరుద్ధరిస్తే మేలు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కష్టాలు గుర్తించి తిరిగి ఆ పథకాన్ని పునరుద్ధ రిస్తే మేలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. దీని వల్ల ఉత్పత్తులను పొలంలోనే నూర్పిడి చేసి ఆరబెట్టుకోవచ్చు.

బిల్లుల చెల్లింపులో జాప్యం...

ప్రారంభంలో కొందరు రైతులు ఉత్సాహం చూపారు. తీరా వాటి నిర్మాణం పూర్తయ్యాక బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగి చొరవ చూపడం మానేశారు. జాబ్ కార్డు ఉన్న కొందరు రైతుల్లో అర ఎకరం నుంచి మూడె కరాల భూములు ఉన్న వారే ఎక్కువ. ఇందులో కొంత భూమిని కల్లం నిర్మించేందుకు వినియోగిస్తే దిగుబడులు తగ్గుతాయి. ఇది తమకు నష్టమని కల్లాల నిర్మాణంపై 'ఆసక్తి చూపలేదు. పొలాల్లో కల్లాలు నిర్మించుకుంటే ఉత్పత్తులు నూర్పిడి, ఆరబెట్టుకోవడం సౌకర్యంగా ఉంటుందనే విషయమై అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. దీంతో రైతులు, సమీపంలోని రహదారులనే వాడుకుంటున్నారు. మండలంలో ప్రస్తుతం వీటి నిర్మాణం నిలిచిపోయింది.ఈ విషయమై ఎపిఓ హరీష్‌ను వివరణ కోరగా వివిధకారణాల వల్ల పథకం నిలిచిందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

తూకం.. జాగ్రత్తే ముఖ్యం

ధాన్యం అమ్మకంలో రైతుల అప్రమత్తతే కీలకం

దళారులను నమ్మితే రైతన్నలు దగా

అధికారుల తనిఖీలతో మోసాల అడ్డుకట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుంది. పంటను విక్రయించి కష్టానికి ప్రతిఫలం వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో దళారులు పల్లెల్లో తిరుగుతూ రైతులకు ఆశ చూపిస్తూ మోసం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దళారులు,మధ్యవర్తులు చేసే మోసాల బారిన పడకుండా ఉండాలంటే రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

రైతులు ఖరీప్ లో సాగు చేసి పండించిన పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. ఈ కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేసి సరైన మద్దతు ధర చెల్లిస్తున్నారు. అయితే ప్రభుత్వం కేంద్రాలతో పాటుగా పల్లెల్లో దళారులు కూడా ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. ఈ సమయంలో రైతులు అప్రమత్తంగా ఉంటేనే మోసాలను అడ్డుకోవచ్చు.

వీటిపై నిఘా అవసరం..

పల్లెల్లో కొనుగోలు సమయంలో వ్యాపారులు కొత్త రకం మోసాలకు తెరలేపుతున్నారు. ధాన్యాన్ని ఎలక్ట్రానిక్ కాంటాల్లో తూకం వేస్తున్నారు. అయితే వ్యాపారులు ఈ కాంటాకు రిమోట్ అమరికరాలను అమర్చి రైతులను మోసం చేసే అవకాశం ఉంది. కాంటాకు కొద్ది దూరంలో కూర్చొని ఎవరికీ కనిపించకుండా రిమోట్తో తేడాలు చేయవచ్చు. ప్రభుత్వం ఇచ్చే ధర కంటే అధిక ధర చెల్లిస్తామని వ్యాపారులు రైతులకు ఆశ చూపి నమ్మించే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వారు ఎక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి సమయానికి డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుంటారు. అదే విధంగా



వ్యాపారులు నేరుగా కల్లాలు, ఇళ్ల వద్దకే వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటారు. వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. పెద్ద తక్కెడల్లో తూకం వేసినప్పుడు బాట్లకు బదులుగా కొందరు బండరాళ్లు, ధాన్యం నింపిన బస్తాలను పెడుతుంటారు. దీంతో సరైన తూకం రాక రైతులు మోసపోయే అవకాశాలు ఉంటాయి.ధాన్యాన్ని తూకం వేసేటప్పుడు వ్యాపారులు రైతులను మాటల్లో ముంచి తూకంలో తేడాలు చేసేందుకు ప్రయత్నిస్తారు.

అవగాహన పెంచాలి...

పంట చేతికొచ్చే సమయంలో వ్యాపారులు గ్రామాల్లో విస్తతంగా తిరుగుతూ రైతులను మోసాలకు గురి చేసే అవకాశం ఉంది. అయితే ఈ సమయంలో రైతులు మోసాలకు గురి కాకుండా అధికారులు వారిని చైతన్య పరచాలి. గ్రామాల్లో అధికారులు నిఘా పెంచి రైతులు మోసాలకు గురి కాకుండా చూడాలి. రైతులను మోసం చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలి.

నమ్మి మోసపోవద్దు : ఇప్ప మొండయ్య... తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మంచి మద్దతు ధర పొందాలి.దళారులు నేరుగా గ్రామా లకు వచ్చి కొనుగోలు చేస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసే అవకాశాలు ఉంటాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలి.



ఈ-కామర్స్ వేర్‌హౌస్‌లలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కే.ఎల్ టెక్నికల్ సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా ఈ-కామర్స్ వేర్హౌసులలో(మేడ్చల్ దగ్గర ఈ కామర్స్ గిడ్డంగులు)లలో ప్యాకింగ్, నిల్వ చేయడము, లోడ్ చేయడము మరియు అన్లోడ్ వంటి ఉద్యోగాలలో పనిచేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఇంగ్లీషు భాష పరిజ్ఞానం కలిగి స్త్రీ పురుష అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించుటకు గాను ఈ నెల 26న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత పేర్కొన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్‌మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు విద్యార్హత కాపీలు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తారని భావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్ అన్నారు. మండలం లోని కేశవాపూర్ ఎస్సీకాలనీ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, సమయ పాలన, తరగతి భోదన వర్క్ బుక్స్, న్యాస్ పరీక్ష మార్కులు విద్యార్థుల సామార్థ్యాలను పరిశీలించారు.అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన అందిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోది స్తుండగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. వారి వెంట సీఆర్పీ మర్రి రవికుమార్ ఉన్నారు.

కేరళ ప్రజలకు ధన్యవాదాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వాయినాడు ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీ చేశారని ప్రియాంక గాంధీ కషిని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన కేరళ ప్రజలకు కతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఏం కోరుకుంటే అదే జరుగుతుందని రాహుల్ గాంధీని ఆశీర్వదిం చినట్లే సోదరి ప్రియాంకను వాయినాడు ప్రజలు ఆదరించారన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిచిన ప్రియాంకగాంధీకి తెలంగాణ ప్రజలపక్షాన అభినందనలు తెలుపుతున్నట్లు రంజిత్‌రెడ్డి తెలిపారు.

గౌడ కార్తీక వనభోజనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఖిలా వరంగల్ చిల్డ్రన్ పార్క్‌లో నేడు ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుచున్న 22వ, గౌడ కార్తిక వనభో జన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ కుటుం బ సభ్యులతో హాజరు కావాలని గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. గోపా వనభోజన కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, సభ్యులు కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

నేడు ఉచిత ధ్యాన శిక్షణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పిరమిడ్ సొసైటీ మూవ్‌మెంట్ పిఎస్ఎస్ఎం హనుమకొండ అధ్యక్షులు ఆనం దాలియా శనివారం హనంకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వాయుపుత్ర ధ్యాన మందిరం కాపు వాడ ములుగు రోడ్ హనుమకొండ యందు అగ్గి భీమయ్య, పిరమిడ్ మాస్టర్‌చే ఉచిత ధ్యాన శిక్షణ ఆత్మజ్ఞాన శిక్షణ, సత్సంగం బోధిస్తారు. మధ్యాహ్నం ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడమైనది చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు ఎవరైనా పాల్గొనవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవీందర్‌కృష్ణ, రామ్మూర్తి, లత, రాధిక, శ్రీకాంత్, రవీందర్ కష్ణ, తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 9989615456, 9959881567 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

పత్తి రైతుల సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు

నవంబర్ 25న వరంగల్ పత్తి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ పత్తి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విత్త నం నుంచి మార్కెట్‌కు వచ్చే వరకు రైతులు దోపిడీకి గురవుతున్నా రన్నారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు రైతు సంఘం కార్యాలయంలో పత్తి రైతురాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షు లు మడిగి నాగరాజు, మేకరి మోహన్ రావు, గుండె కారు మహేందర్, బాబురావు, గోపాల్‌రావు,ఉప్పలయ్య,చిన్నమహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో బీజేపీ సంబరాలు

నవతెలంగాణ-పాలకుర్తి

మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి లేగ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మహారాష్ట్రలో అధికారంలోకి తీసుకువచ్చాయని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, అధికార ప్రతినిధి నిరంజన్, మండల అధ్యక్షులు దుంపల సంపత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, జిల్లా సీనియర్ నాయకులు, భాగాల నవీన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మారం రవి కుమార్, పెనుగొండ సోమేశ్వర్. వేల్పుల దేవరాజ్, గోనే అమరేందర్, పబ్బ సంతోష్, ఎఫ్ఎస్సిఏ డైరెక్టర్ ఈర్ల రాజు, లకావత్ రవి, పిట్టల సైదులు, రాజు పాల్గొన్నారు.



ఘనంగా డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వేరోస్ వ్యవస్థాపకులు మాజీ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ యూనివర్సిటీ ఇంచార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదిన రోజున అందరూ ప్రతిజ్ఞ దివాసును పాటించాలని ప్రతిజ్ఞ దివస్ అంటే నిరుపేద విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎదగాలని ఆకలి అయితే అన్నంకు బదులు అక్షరాలు తినాలని, డప్పులు కొట్టిన చేతులతో డాలర్లు పట్టాలని, కొడవలి పట్టిన చేతులతో కంప్యూటర్ పట్టాలని, మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు మనిషి వ్యాయామం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శిగా ఉండి మాలావత్ పూర్ణ, ఆనంద్‌లను చిన్న వయసులోనే ప్రపంచంలో అతిపెద్దదైన ఎవరెస్టు శిఖరం ఎక్కించారని ఎందరో విద్యార్థులను డాక్టర్స్‌గా ఇంజనీర్లుగా తీర్చిదిద్దారని విద్యార్థులను గొప్ప గొప్ప స్థాయిలో ఉంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం నాయకులు ఓదెల అరిస్టాటిల్ వరుణ్ తేజ్ వరప్రసాద్ ప్రసన్న కుమార్ రాకేష్ వంశీ శివ, హేమంత్ మధుకర్, నరసింహ కరీం రోహిత్ రాధాకష్ణ, సుచీన్ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

లార్డ్స్ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

హసన్‌పర్తి : హసన్ పర్తి మండలం భీమారంలోని లార్డ్స్ అనాథ వద్ధ ఆశ్రమంలో స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆర్ఎస్పీ టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్ఎస్పీ టీం జిల్లా ఇంచార్జ్ చాతల్ల వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా వద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెల్తూరి సాయికుమార్, అశ్రమం నిర్వాహకులు డాక్టర్ నరేష్, కుమ్మరి సుభాష్, మూల నరోత్తము రెడ్డి, సౌరం రవితేజ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన టీపీటీఎఫ్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-సుబేదారి



శనివారం సాయంత్రం 5 గంటలకు డిఇఓ వరంగల్ కార్యాలయంలో టిపిటిఎఫ్ నూతన జిల్లా కార్యవర్గం డి ఈ ఓ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని కడారి భోగేశ్వర్ రాష్ట్ర కార్యదర్శి డిఇఓకు పరిచయం చేశారు. పరిచయ కార్యక్రమం అనంతరం డిఈఓకు వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ముఖ్యంగా గత వేసవిలో పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించినటువంటి ఉపాధ్యాయులకు ఈ ఎల్స్ వెంటనే మంజూరు చేయడం కొరకు అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. డిఈఓ కార్యాలయంలో కాలయాపన లేకుండా పెండింగ్ ఫైల్స్ ను సత్వరమే క్లియర్ చేయాలని కోరగా డిఈఓ స్పందిస్తూ ఎన్నికల విధులలో పాల్గొన్నవారికి 2,3 రోజుల్లో ప్రొసీడింగ్ ఇస్తానని, కార్యాలయం లో పెండింగ్ ఫైల్స్ ను సత్వరమే క్లియర్ చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉటుకూరి అశోక్,ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, ఉపాధ్యక్షులు ముజాయిద్ ఆలీ,కార్యదర్శి ప్రసాద్ మనుపాటి వేంకటేశ్వర్లు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్ బంగారునగల చోరీ

నవతెలంగాణ-ఎన్జీఓస్ కాలనీ



కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో ఓ ఇంట్లో దొంగలు పడి బంగారునగలు చోరీ చేసినట్లు ఎస్ఐ వి నవీన్ కుమార్ తెలిపారు. వివరాల్లోకివెళితే శుక్ర వారం సాయంత్రం 7.10 గంటల సమయంలో దావకిషోర్ ప్రశాంత్ నగర్ అను అతని ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న 20.9 గ్రాముల బంగారం హారం సెట్, 9.5 గ్రాముల బంగారు వడ్డానము, 2 తులాల రెండు బంగారు కాయిన్‌లు, 2.5 తులాల రెండు బంగారు గాజులు మొత్తంగా 34 తులాల తొమ్మిది గ్రాముల బంగారం చోరీకి గురైందని మొత్తం వాటి విలువ రూ.14,89,309లు ఉంటుందని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగానమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని పెద్దకోడపాక కాంప్లెక్స్ హెచ్ఎం మాలోతు సారయ్య అన్నారు. మండలంలోని గట్లకనపర్తి, మాందారిపేట గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్ బోధన తీరు తెన్నులను, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు రానట్లయితే, ముందస్తుగా సెలవు అనుమతి తీసుకోవాలని సూచించారు. గైర్హాజరైన ఉపాధ్యాయులకు శ్రీముఖలు జారీ చేశారు. ఉన్నత పాఠశాలలో గణిత బోధన తీరు తెన్నులను గమనించి పలు సూచనలు చేశారు. డైరీ వినియోగించాలని, బోధనోపకరణాలు బోధనలో వినియోగించాలని తెలియజేశారు. విద్యార్థులు చదవడం, రాయడాన్ని పరిశీలించారు. వర్క్ షీట్ల నిర్వహణ రోజువారిగా ఉండాలని సూచించారు. ఆయన వెంట సిఆర్ పి వంశీ పాల్గొన్నారు.



వరంగల్

నేటి కార్తీక మాస వనభోజనాలకు పద్మశాలీలు తరలిరావాలి
వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ వడ్నాల నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ వాకర్స్ మైదానంలో జరుగుతున్న నేటి (ఆదివారం) కార్తీక మాస వనభోజనాల కార్యక్రమానికి పద్మ శాలీలు తరలిరావాలని పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ వడ్నాల నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం కాశిబుగ్గ మార్కండేయ గుడి వద్ద నిర్వహించిన పద్మశాలి సంఘం సమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ నరేందర్ మాట్లాడుతూ నేటి వనభోజనాల కార్యక్రమంలో సినీ, టీవీ కళాకారులచే ప్రదర్శనలు, పూజలు, అభిషేకాలు, ఉసిరి పూజలు, దీపోత్సవం జరుగుతాయని కాబట్టి పద్మశాలీలందరూ తమ కుటుంబ సభ్యులతో రావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆడెపు రవీందర్, గోరంటాల రాజు యువజన సంఘం అధ్యక్షుడు బేతి అశోక్, నాయకులు బైరి శ్యాంసుందర్, చిప్ప వెంకటేశ్వర్లు, ములక సురేష్, మార్గం ఎల్లయ్య, మురళీకృష్ణ, రమేష్, వెంకటేశ్వర్లు, క్రాంతి, సాంబయ్య సత్యనారాయణ, సతీష్, దీన్ దయాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలో మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి వర్ధన్నపేట ప్రభుత్వ సీహెచ్‌సీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం భిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమండ్ల ఎలేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి, కౌన్సిలర్‌లు తోటకూరి రాజమణి, బానోతు అనితశ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిల్వర్‌కుమార్ స్వామి, తుమ్మల యాకయ్య, పొనుగోటి భాస్కర్‌రావు, గొడిశాల.శ్రీను, ఎరుగొండ వేణుగోపాలరావు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజ్ డమ్ పాఠశాలలో.. స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని విజ్ డమ్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన వేడుకలు విద్యార్థుల ఆనందోత్సవాలు, కోలాహాల మధ్య అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు లయన్స్ క్లబ్ పర్వతగిరి శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా మారడానికి విద్య అతి ముఖ్యమని, చదువుతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలు ఆటలు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం లాంటివి విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45మంది విద్యార్థిని విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి వాళ్ళ తోటి చిన్నారులకు పాఠ్యాంశాలను బోధించారు. దీనిలో ఒకరోజు ప్రిన్సిపాల్ గా మోక్షజ్ఞ, డిఈఓగా వర్ధన్, ఎంఈఓగా శశిత్ సాయిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయునిఉపాధ్యాయులు మెమెంటోలు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ఆధ్యాత్మికతతో విద్యార్థుల్లో మంచి నడవడిక
న్యూరామన్ హైస్కూల్ కరస్పాండెంట్ అశోక్



నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పరిజ్ఞానం మంచి నడవడికకు నాంది అవుతుందని న్యూ రామన్ హైస్కూల్ కరస్పొండెంట్ అశోక్ అన్నారు. ఏవివి కళాశాలలో ఇటీవల నిర్వహించిన భాగవత శ్లోక పారాయణ పోటీలలో విజేతలుగా నిలిచిన 80ఫీట్ రోడ్డు లోని న్యూ రామన్ హైస్కూల్ విద్యార్థులు వెల్ది వేదాజ్ఞా, కుశాల్, చైతన్య రిషి, త్రిలోచన్, లక్ష్మీచిన్మాయ్, వరుణ్ తేజ్, స్మైలీలను శనివారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మికత పై అవగాహన ఉండాలని వీటివల్ల విద్యార్థుల మానసిక స్థితి ధృఢంగా తయారు అవుతుందని, తద్వారా పిల్లలు చదువుల్లో మరింత రాణిస్తారనిన్నారు. ఆధ్యాత్మికత వల్ల మంచి విషయాలు తెలుస్తాయని ఇతరులతో ఎలా నడుచుకోవాలో, పెద్దలను ఎలా గౌరవించాలో పిల్లలకు తెలిసి వస్తుందని అందుకే తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో పాల్గొని రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభినందించిన వారిలో ఆయనతో పాటు న్యూ రామన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రేష్మ కౌశిర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత
50 కేజీల బియ్యం అందజేత



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి కాశివొజ్జుల విజయ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్ను అరుణాకర్ విజయ కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన విజయ మృతి విషయం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి బియ్యం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్ నాయకులు గట్టు బాలరాజు, శ్రీపతి మోహన్, ఇటుకల సాంబయ్య, లింగం శ్రీనివాస్, జన్ను రంజిత్ పాల్గొన్నారు.

గ్రూప్-2 ఎగ్జామ్‌పై అవేర్‌నెస్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో కెరీర్ గైడెన్స్ సెల్. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రూప్-2 ఎగ్జామ్ పై అవేర్‌నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోటి పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ టి. జవన్ కుమార్ మాట్లాడుతూ పోటి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు మన కళాశాలలో ఉన్న విద్యార్థులు ఒక గోల్ సెట్ చేసుకోవాలని, దానికోసం నిరంతరం కష్టపడాలని అలాగే మన కళాశాలలో ఉన్న టీచింగ్ సిబ్బంది ద్వారా గ్రూప్స్ ఎగ్జామ్స్ పై పట్టు సాధించాలని వివరించారు. ఈకార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ వెంకటరమణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యాలు సూచనలు, సలహాలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి
ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రుల ఫీజుల దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తూ పేదలకు సరైన వైద్యాన్ని సకాలంలో అందించాలని ప్రగతి శీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా (పీవైఎల్)జిల్లా ప్రధాన కార్యదర్శి కంధాల రంగయ్య అన్నారు. కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సర్వే చేశారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవైఎల్ బీపీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్పిటల్స్ సర్వే చేస్తున్నామన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజు దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు జంపాల రాంప్రసాద్, పెరమాల జానకి రాములు, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-గార్ల:

కేరళ లోని వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ విజయం సాధించడాన్ని హర్షిస్తూ శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్‌లాల్ లు మాట్లాడుతూ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రియాంక గాంధీ నాలుగు లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలవడం అభినందనీయమన్నారు. ఈ విజయోత్స వేడుకలలో మండల నాయకులు టి.కృష్ణగౌడ్, షంషాద్ బేగం, బి.హతీరామ్‌నాయక్, యాకుబ్ పాషా, బాబూలాల్, రామ్ కుమార్, సాయి, పి.వెంకటేశ్వర్లు, భీముడు, ఎం.వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ జనగణనలో బీసీ కులగణన చేయాలి
.శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి
బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ
ఈనెల 25న రవీంద్రభారతిలో సభ



నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఈనెల 25వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న 'బీసీల సమరభేరి" పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కో-ఆర్డినేటర్ కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్‌రామరాజు మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా వుండి ఉత్పత్తి శ్రేణులుగా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యారని వాపోయారు. 75 కోట్ల మంది బీసీలు ఆర్థిక, సామాజిక దోపిడీకి, తీవ్ర అసమానతలకు గురువుతున్నారని విచారం వ్యక్తం చేశారు. జనాభా దమాషా ప్రకారం నిధుల కేటాయింపులో, విద్యా, ఉద్యోగ పదోన్నతుల్లో తీవ్ర అసమానతలు, అవమానాలే బీసీలకు మిగిలాయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ కేంద్రంలో ఒక బీసీ మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఈచర్య బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. బీజేపీ చెప్తున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్‌కు అర్థం ఇదేనా ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ రంగాల్లో బీసీల వాటా పెంచి క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలన్నారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేసి బీసీలకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. న్యాయ వ్యవస్థలో గణనీయ వాటా కోసం బీసీలు ప్రశ్నించాలన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా చట్ట సభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు కేటాయించాలన్నారు. తద్వారా బీసీల్లోని అట్టడుగు వర్గాలు కూడా రాజకీయ చైతన్యంతో తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారని ఆకాంక్షించారు. అడుగడుగునా అన్యాయానికి గురవుతున్న బీసీల హక్కుల కోసం గత అర్ధదశాబ్ద కాలంగా పోరాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్నో హక్కులను సాధించిందన్నారు. అందులో భాగంగా జాతీయ అధ్యక్షులు ర్యాగ కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తమకు తెలియకుండానే జరుగుతున్న నష్టాన్ని, కష్టాన్ని బీసీలు గుర్తించి రణం చేయాలని, లేకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవన్నారు. ఐక్యతే మన బలమని పోరాటమే మన ఆయుధమని హితబోధ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు బండోజు ఉపేంద్రాచారి, చిత్తారి సోమన్న, పైండ్ల యాకయ్య నల్ల అవేత్ కుమార్, తోట సురేష్, నలమాస విక్రమ్, బొల్లేపల్లి శ్రీనివాస్, కోలా సత్యం, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థుల ఎదుగుదలకు సోపానాలు..
ఎస్‌జీఎఫ్ఐ చైర్మన్ డీఈవో ఎ.రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని కల్వల గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ అండర్-17 బాల బాలికల పోటీల ప్రారంభ సమావేశం పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, విశిష్ట అతిథులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా చైర్మన్, జిల్లా విద్యాధికారి ఎ.రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఘంటా సంజీవరెడ్డి , విద్యాధికారి రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుంచి వ్యయప్రయాసలకు ఓర్చుకొని విచ్చేసిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఆడాలన్నారు. క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని, క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని, ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని, విద్యార్థి విద్యార్థినిలు పాఠశాలలో క్రీడలలో పాల్గొనాలని విద్యార్థులకు హితవు పలికారు. ముఖ్యంగా బాలికలను క్రీడలలో పాల్గొనేలా చూడాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. క్రీడలకు సహకరించిన మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి ని, ఆర్థిక దాతలైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, మాజీ విద్యా కమిటీచైర్మన్ లింగాల పిచ్చయ్య, పూర్వ విద్యార్థి భూక్య రామచంద్రనాయక్, పోడిటి దినేష్‌లను ఘనంగా సన్మానించారు. తదనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్‌రెడ్డి అధికారికంగా క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించగా మొదటగా నిజామాబాద్ వర్సెస్ వరంగల్ జట్లు ఆడాయి. ఈకార్యక్రమంలో మండల అభివద్ధి అధికారిని జె.క్రాంతి, కేసముద్రం ఎస్సై మురళి, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ మందుల శ్రీరాములు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పరిశీలకులు పవీ రమణ, కృష్ణమూర్తి, రమేష్, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సత్యనారాయణ, ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంట పుష్పలత, ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మార్గం మౌనిక, వీవో మాందాటి కళావతి, టోర్నమెంట్ కన్వీనర్ పీడీ కొప్పుల శంకర్, సీహెచ్.ఐలయ్య, కొమ్ము రాజేందర్, విజయ్ చందర్, పాఠశాల ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ, తండా సదానందం, వి.నాగేందర్, ఆర్.భిక్షపతి, ఎం. ఏకాంబరం, వి. రాజేంద్ర చారి, బి.బాలసొరెడ్డి, కె.రాములు, కె.పార్వతి, ఎండీ. జుబేర్అలీ, వి.రాము, జి.నాగరాజు, ఎ.లింగయ్య, సీఆర్‌పీ ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యూ.నవీన్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్ కమ్ మేనేజర్లు, అఫీషియల్స్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్
50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ మున్సిపాలిటీ 6వ వార్డు నివాసి, సుమారు 20 సంవత్సరాలు గా పారిశుధ్య కార్మికులరాలిగా సేవలు అందించి, ఇటీవల అనారోగ్యంతో మరణించిన మంగళపెల్లి మేకల వెంకటమ్మ కుటుంబానికి అండగా ఉంటామని తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కుటుంబ సభ్యులను కలిసి సహాయార్థంగా శనివారం 50 కేజీల బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ పెద్దమనుషులు కుంటకొమ్ము సోమయ్య, రాయిశెట్టి చంద్రయ్య, రాయిశెట్టి సోమయ్య, యాకయ్య టీచర్, పల్ల వెంకన్న, యాకయ్య, కూత వెంకన్న, శోభన్, యాకేందర్, బాలాజీ, వెంకటేష్, నాగరాజు, శేఖర్, దయాకర్, మమత, వెంకటమ్మ మల్లమ్మ, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడి.. ఐదుగురికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో శనివారం పిచ్చికుక్క దాడిలో ఐదుగురు గాయపడ్డారు. మున్సిపల్ కేంద్రంలోని కార్గిల్ స్తూపం వద్ద వివిధ పనుల నిమిత్తం నిలిచి ఉన్న వ్యక్తులపై పిచ్చికుక్క ఒక్కసారిగా దాడి చేసింది. ఈ దాడిలో మరిపెడ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ మెరుగు సంజీవ, మాలోతు అనిల్, ధారావత్ కొమురెల్లి, బానోత్ నాగులు, దుర్గాప్రసాద్, మరొకరు ఖమ్మం జిల్లాకు చెందిన బొబ్బ సంజీవరెడ్డిలకుగాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నాయక్ చికిత్స అందించారు. కుక్క కాటుకు సంబంధించి యాంటీ వ్యాక్సిన్‌ను క్షతగాత్రులకు వేశారు. మున్సిపాలిటీలో కుక్కల బెడద కొంతకాలంగా ఎక్కువైంది.. వీధుల్లో గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతూ ఒంటరిగా వెళ్లే పాదచారులపై దాడి చేస్తున్నాయి. ప్రతి ఏటా కుక్కల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళనచెందుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకొని వీధి కుక్కలను కట్టడి చేయాలని, కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్
నవంబర్ 25 నుంచి డిజిటల్ క్విజ్
నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల

నవతెలంగాణ-మహబూబాబాద్

యువత భాగస్వామ్యం కోసం భారత ప్రభుత్వం ఒక కొత్త వేదికను ప్రారంభించిందని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి జిల్లా అధికారి అన్వేష్ చింతల తెలిపారు . 2025 లో జరిగే నేషనల్ యూత్ ఫెస్టివల్ స్థానంలో 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌ను ప్రారంభించనున్నారని, జాతీయాభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్న ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా దీనిని రూపొందించినట్టు తెలిపారు. 2025 జనవరి 11, 12 తేదీల్లో జాతీయ యువజనోత్సవం (నేషనల్ యూత్ ఫెస్టివల్) సందర్భంగా వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ జరుగుతుందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ ఈ వారం మొదట్లో ప్రకటించినట్లు తెలిపారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 3,000 మంది యువనేతల మధ్య ముఖాముఖి జరగనుందన్నారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 5 వరకు www.mybharat.gov.in నందు పాల్గొని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా యువతకు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల పిలుపునిచ్చారు.

నూతన ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందించాలి
టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాస్టి రమేష్



నవతెలంగాణ-గూడూరు

నూతనంగా నియమించబడ్డ ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించాలని గూడూర్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ రఫీని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాస్టి రమేష్ శనివారం కలిశారు. డీఎస్సీ-2024 ద్వారా నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయుల ప్రాన్ నెంబర్ కేటాయింపు అలస్యంపై తక్షణమే స్పందించి సకాలంలో జీతాలు అందించాలని కోరారు. డీఎస్సీ-2024 నూతన ఉపాధ్యాయుల నియామకం అక్టోబర్ 10న జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు ప్రాన్ నంబర్ రాకపోవడం వల్ల ఉపాధ్యాయుల వేతనాల్లో జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలతో ముడిపడి ఉన్న ప్రాన్ నంబర్‌ను వెంటనే ఉపాధ్యాయులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్, కిరణ్, ఊకె శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ పెద్దవంగర:

సంతానం కలగడం లేదని మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ కథనం ప్రకారం నర్సింహులపేట మండలం, కొమ్ములవంచ గ్రామానికి చెందిన మేడి వాసు రఘునమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కూతురు ప్రశాంతి (26)ని చిట్యాల గ్రామానికి చెందిన అనపురం అనిల్‌తో ఏడాదిన్నర క్రితం వివాహం చేశారు. అప్పటి నుండి సంతానం కలగడం లేదని మనస్తాపం చెందిన ప్రశాంతి మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎఔతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గీత కార్మికుని కుటుంబానికి సమ్మి గౌడ్ పరామర్శ
75 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం అప్ప ఐపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కందాల వెంక టయ్య భార్య కందాల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఉపే ంద్ర భర్త వెంకటయ్యను కుమారులు రమేష్, శ్రీకాంత్ కుమార్తెలు సుభద్ర, సుగుణ, రజితలను గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం పరామర్శించి ఉపేంద్ర పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా ఆకుటుంబానికి 75 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. అనంతరం కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు, కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య మాట్లాడుతూ ఏగ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్‌గౌడ్, మోడం రాజు, గంధసిరి బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, సారయ్య వెంకటమల్లు వెంకన్న సాంబయ్య, శ్రీను, వెంకటాద్రి యాదగిరి, వెంకన్న, ప్రభాకర్, సుధాకర్, విజేందర్, అశోక్, హరీష్, ఎస్కే.జానీ, ఎస్కే.సైదులు తదితరులు పాల్గొన్నారు.

చలికాలం జాగ్రత్తలు తీసుకోవాలి
డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయి రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ జి మురళీధర్‌శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదముందని, ఈ నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి
పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3వేల చొప్పున పెన్షన్‌ను మీడియా అకాడమీ ద్వారా అందించడం జరుగుతుందని, జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి నవంబర్ 26 లోపు అందజేయాల్సిందిగా పౌరసంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

దివ్యాంగులకు ఆటలపోటీలు..



నవతెలంగాణ- మహబూబాబాద్

ప్రతి ఏటా డిసెంబర్ 3వతేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో శనివారం మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా సంక్షేమ అధికారి శిరీష ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మనోధైర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. దివ్యాంగులతో క్యారమ్స్, చెస్ షార్ట్ పుట్ వేసి దివ్యాంగులను ప్రోత్సాహపరిచారు. అదేవిధంగా ఈ క్రీడల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. దివ్యాంగులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కేటగిరి వైజ్ సీనియర్స్, జూనియర్స్ విజేతలు ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి, పీఈటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు బోర్ల ఉపేందర్ గౌడ్, మలుసురు, సయ్యద్ ఖాజా, రషేదా, యాకూబ్ పాషా, వినోద్‌రెడ్డి, కృష్ణయ్య వి.సాగర్, సుదర్శన్, రమేష్ సిబ్బంది బి.రాజు, పి.వెంకన్న, భిక్షపతి, వరప్రసాద్, అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి, పీఈటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు బోర్ల ఉపేందర్‌గౌడ్, మలుసురు, సయ్యద్ ఖాజ, రషేదా, యాకూబ్ పాషా, వినోద్ రెడ్డి, కృష్ణయ్య, వి.సాగర్, సుదర్శన్, రమేష్ సిబ్బంది బి.రాజు, పి.వెంకన్న, భిక్షపతి, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

మహర్షి విద్యార్థి సానియాకు వెండి పథకాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

గోవాలోని పెడెం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగిన 24వ ఎఫ్ఎస్కే కరాటే చాంపియన్‌షిప్‌లో స్థానిక మహర్షి విద్యాలయలో మూడో తరగతి చదువుతున్న మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లికి చెందిన మహమ్మద్ సానియా అండర్-10 విభాగంలో రెండువెండి పథకాలు సాధించింది. ఈ పోటీల్లో 25 దేశాలు పాల్గొనగా సానియా తన ప్రతిభ కనబర్చి పథకాలు సాదించింది.

స్నేహితుడి కుటుంబానికి చేయూత
రూ.35 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అలువాల రాంబాబు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 1990-1991 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు రాంబాబు కూతురు ఆగు కృపా పేరుపై రూ.35000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈకార్యక్రమంలో గుగ్గిళ్ళ పేరయ్య, సయ్యద్ కరీం, మహమ్మద్ రహీం, మేడి ప్రవీణ్, శ్రీలత, ఆశ, సదానందచారి, యాకన్న, బత్తుల వీరస్వామి, గుర్రం ప్రభాకర్ లు పాల్గొన్నారు.





సామాజిక విప్లవ సాహిత్యం యువతరానికి స్ఫూర్తి

- ప్రతిఘటన మాసపత్రిక ఆవిష్కరణలో జాన్‌వెస్లీ, డీజీ నర్సింహారావు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

మహనీయులు మార్క్స్, పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక విప్లవ సాహిత్యాన్ని నేటి యువతరం అధ్యయనం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని కేవీపీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం ప్రచురించిన ప్రతిఘటన మాస పత్రికను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సమకాలీన పరిస్థితులు, రాజ్యాంగ రక్షణ, దళితులు, బలహీన వర్గాల చట్టాలు వంటి కీలక అంశాలతో ప్రతిఘటన మాసపత్రికను ప్రచురించామని తెలిపారు. నేటి యువతరం పుస్తక పఠనశక్తిని మరింత పెంచుకోవాలని సూచించారు. సాహిత్యంతో సాన్నిహిత్యం చేస్తే సమర్థవంతమైన మనుషులుగా మారుతారని విశదీకరించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేవీపీఎస్ నిర్మించిన ఉద్యమాలు సామాజిక చైతన్యానికి బాటలు వేస్తాయన్నారు. దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా యువతరాన్ని ప్రతిఘటన పత్రిక సిద్ధం చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కురుమయ్య పాలడుగు నాగార్జున, నందిపాటి మనోహర్, పల్లెర్ల లలిత, డి రాధాకృష్ణ, సహాయ కార్యదర్శులు తిప్పారపు సురేష్, దుర్గం దినకర్, కోట గోపి, మంద సంపత్, దుడ్డేల రామ్మూర్తి, ఎం ప్రకాష్ కరత్ తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ నివేదిక అనంతరం మాదిగ ఉపకులాల వర్గీకరణ

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో వెల్లడి
- నల్లగొండలో ఎన్‌జీ కళాశాల ఆవరణలో సభ



నవతెలంగాణ– నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కమిషన్ నివేదిక అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మాదిగ ఉప కులాల వర్గీకరణకు సిద్ధమవుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రాలు ఉపకులాల వర్గీకరణ చేసుకోవచ్చున్న సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా.. తాము చేవెళ్ల డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని అన్నారు. బురుగుల రామకృష్ణన్ భవన్‌లో కమిషన్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తోందని చెప్పారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల ఆవరణలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సారధ్యంలో శనివారం జరిగిన మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకం కాదని చెప్పారు. సమాజంలో ఉన్న ఉప కులాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. డిసెంబర్ 14 వరకు కమిషన్ అర్జీలను స్వీకరిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వాదనను రాతపూర్వకంగా కమిషన్‌కు చెప్పుకోవచ్చని సూచించారు. ఉపకులాల వర్గీకరణ ద్వారా విద్య, ఉద్యోగాలు, ఉపాధిలో మెరుగైన అవకాశాలు లభిస్తా యని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు నల్లగొండ పట్టణ శివారు రైల్వే బ్రిడ్జి నుంచి ఎన్‌జీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, వరంగల్ కాకతీయ కళాశాల ప్రొఫెసర్ మల్లేష్, ఎమ్మెల్యేలు మందుల సామెల్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, చేవెళ్ల ఎమ్మెల్యే లక్ష్మణ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, చాలా యాదయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

కేఎల్ డీమ్డ్ టు బీ వర్శిటీలో యూజీ, పీజీ ప్రోగ్రామ్లకు దరఖాస్తులు

హైదరాబాద్: ఇంజినీరింగ్, ఉన్నత విద్య కోసం భారతదేశంలో ప్రముఖ విశ్వవిద్యాలయంగా వెలుగొందుతున్న కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ, దాని ప్రఖ్యాత కేఎల్ ప్రవేశ పరీక్ష (కేఎస్ఈఈఈ) 2025 కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది. విద్యాపరంగా వివిధ విభాగాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో విస్తృతమైన స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ను కూడా విశ్వవిద్యాలయం ప్రారంభించింది. విభిన్న విద్యాపరమైన ఆసక్తులకు తగినట్లుగా, కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ 2025 అడ్మిషన్ల కోసం ప్రత్యేక పరీక్షల సమగ్ర సూట్ను ప్రవేశపెట్టింది. ఇంజినీరింగ్ ఆశావాదులు కేఎస్ఈఈఈ 2025 కోసం దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇది తమ అత్యున్నత ఇంజినీరింగ్ ప్రోగ్రామ్లకు అవకాశాలను మంజూరు చేస్తుందని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు.




బాదంపప్పులు తింటే కండరాల నొప్పులుండవు!

ముంబయి: బాదంపప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడటం, నొప్పి, కండరాలు దెబ్బతినడం తగ్గి వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుందని ఒక కొత్త అధ్యయనం కనుగొంది. ఈ కొత్త అధ్యయనం, వ్యాయామం తర్వాత కోలుకోవటాన్ని బాదం ఎలా ప్రభావితం చేస్తుందో, అన్వేషించే శాస్త్రీయ ఆధారాలను పెంచుతుంది. మునుపటి అధ్యయనాలు అలసట, వ్యాయామ జీవక్రియ భావాలపై బాదం ప్రభావాన్ని పరిశోధించాయి. ఈ కొత్త అధ్యయనం, కరెంట్ డెవలప్మెంట్స్ ఇన్ న్యూట్రిషన్లో ప్రచురితమైంది. దీనికి ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చింది. పరిశోధకులు ట్రెడ్మిల్ రన్కు ముందు, తరువాత పరిశోధనలో పాలు పంచుకున్నవారి కండరాల నొప్పి, కండరాల పనితీరు, కండరాల నష్టం/వాపును కొలిచారు. వ్యాయామం రికవరీ సమయంతో పోలిస్తే బాదం తీసుకున్న గ్రూప్ తక్కువ క్రియాటిన్ కినేస్ స్థాయిలు కలిగిఉన్నట్లు కనుగొన్నారు. 24, 72 గంటలలో మెరుగైన కండరాల పనితీరు కన్పించింది.

మణిపాల్ సిగ్నా 'సర్వః' విడుదల

హైదరాబాద్: అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీలో ఒకటైన మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ తన కొత్త ఆరోగ్య బీమా పథకం 'మణిపాల్సిగ్న సర్వః'ను విధుల చేసినట్లు ప్రకటించింది. పూర్తి ఆరోగ్య బీమా పరిష్కారాన్ని అందించేలా ఇది రూపొందిందింది, విస్తృత కస్టమర్ విభాగాలకు సరసమైన, సమగ్రమైన ఆరోగ్య కవరేజీని అందిస్తుంది. భారత్లో భీమా పాలసీ తీసుకొని లేదంటే సరి అయిన కవరేజి లేని వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించింది. మణిపాల్సిగ్గా హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ప్రసూన్ సిక్టర్ మాట్లాడుతూ, 'మణిపాల్సిగ్నా వద్ద, మా నిబద్ధత కేవలం ఆరోగ్య బీమాను అందించడం కంటే ఎక్కువగా ఉంది. 'మణిపాల్ సిగ్నా సర్వః' విడుదలతో, మేము పూర్తి ఆరోగ్య బీమా పరిష్కారాన్ని పరిచయం చేస్తున్నాము, ఇది విభిన్న కస్టమర్ విభాగాలను మాత్రమే కాకుండా, ప్రభుత్వం, రెగ్యులేటర్ 'ఇన్సూరెన్స్' లక్ష్యం చేరుకోవటంలో తోడ్పడుతున్నాము' అని అన్నారు.



హిందీ మహావిద్యాలయ గుర్తింపు రద్దు

- ఉస్మానియా యూనివర్సిటీ సంచలన నిర్ణయం
- ఓయూ అధికారుల సంతకాలు ఫోర్జరీ జరిగినట్టు నిర్ధారించిన విచారణ కమిటీ
- స్వయం ప్రతిపత్తి రద్దు చేయాల్సిందిగా యూజీసీకి సిఫారసు
- ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోర్సు ఓయూ పర్యవేక్షణలో పూర్తి

నవతెలంగాణ–ఓయూ

నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల విద్యార్హధ్రువీకరణ పత్రాలను ఫోర్జరీ చేసిన కళాశాలపై ఉస్మానియా యూనివర్సిటీ కఠిన చర్యలు తీసుకుంది. ఉత్తీర్ణులైన విద్యార్థులను ఫెయిలైనట్టు, ఫెయిలైన విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు తప్పుడు సమాచారాన్ని అందించిన హిందీ మహావిద్యాలయం గుర్తింపును రద్దు చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. 2019 -2022 విద్యాసంవత్సరానికి సంబంధించి యూజీ ఆరో సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిలైన 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టుగా, ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థులు ఫెయిలైనట్టుగా తారుమారు చేసిన జాబితాను ఓయూ పరీక్షల నియంత్రణ కార్యాలయానికి హిందీ మహావిద్యాలయం సమర్పించింది. సదరు విద్యాసంస్థ టీఆర్(ట్యాబులేషన్ రికార్డ్స్) రికార్డులపై అనుమానం రావటంతో ఓయూ అధికార యంత్రాంగం సమగ్ర విచారణకు కమిటీ వేసింది. మూడు దఫాలుగా హిందీ మహావిద్యాలయ విద్యాసంస్థను సందర్శించిన కమిటీ విస్తుపోయే అంశాలను గుర్తించింది. స్వయంప్రతిపత్తి కలిగిన హిందీ మహావిద్యాలయం పరీక్షల నిర్వహణ, పేపర్ ఎవాల్యూషన్ వారి అధ్యాపకులతోనే నిర్వహిస్తోంది. ఇదే అదనుగా అక్రమాలకు పాల్పడ్డట్టు కమిటీ గుర్తించింది. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు కామర్స్ సమాధాన పత్రాలను దిద్దినట్టుగా తేలింది. విద్యార్థుల మార్కుల జాబితాలన్నీ ఫోర్జరీ చేసినట్టుగా గుర్తించింది. పరీక్ష పత్రాలు, ఎవాల్యూషన్, అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వివరాలు కళాశాల యాజమాన్యం కమిటీకి సమర్పించకపోవటం గమనార్హం. యూనివర్సిటీ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కిన కళాశాల నిర్లక్ష్యంపై



పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సిందిగా కమిటీ అభిప్రాయపడింది. మరో దఫా కళాశాలను సందర్శించిన ఓయూ విచారణ కమిటీ యూజీ 2023 -24 బ్యాచ్ టీఆర్ రికార్డుల్లో ప్రిన్సిపాల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంతకాలు, స్టాంపులు లేనట్టు గుర్తించింది. యూనివర్శిటీ తుది నిర్ణయం తీసుకునే వరకు కళాశాల స్వయం ప్రతిపత్తిని అబయన్స్‌లో పెట్టాలని కమిటీ సిఫార్సు చేసింది. తుది నిర్ణయం కోసం వేసిన మరో కమిటీ సైతం అక్టోబర్ 4,న సమగ్ర విచారణ చేపట్టింది. యూనివర్సిటీకి సమర్పించిన 2022 యూజీ 6వ సెమిస్టర్ ఫలితాలు తప్పని, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంతకాన్ని ఫోర్జరీ చేశారని తేల్చారు. హిందీ మహా విద్యాలయ యాజమాన్యం 13 మంది బీకాం, 27 మంది బీఎస్సీ, 9 మంది బీబీఏ విద్యార్థులు పాసైనట్టుగా యూనివర్శిటీకి తప్పుడు సమాచారాన్ని ఇచ్చినట్టు తేలింది. నలుగురు బీకాం, బీబీఏ విద్యార్థి ఉత్తీర్ణులైన ప్పటికీ ఫెయిలైనట్టుగా రికార్డులు తారుమారు చేశారు. ఈ విషయమై వివరణ ఇచ్చిన కళాశాల యాజమాన్యం.. తమ పరీక్షల విభాగం రికార్డుల్లో పొరపాట్లు జరిగినట్టు ఒప్పుకుంది. అయినప్పటికీ తప్పు చేసిన వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఓయూ పరీక్షల విభాగం ఈ విషయమై పదే పదే హెచ్చరించినప్పటికీ హిందీ మహావిద్యాలయం పెద్దగా స్పందించలేదు. దీంతో విచారణ కమిటీ నివేదికలను యూనివర్శిటీ స్థాయి సంఘానికి నివేదించింది . ఈ విషయమై తీవ్రంగా స్పందించిన ఓయూ స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) సంబంధిత రికార్డులను సత్వరమే సీజ్ చేయాల్సిందిగా ఓయూ పరీక్షల నియంత్రణాధికారి, డీన్ సీడీసీలను ఆదేశించింది. ఓయూ అదనపు పరీక్షల నియంత్రణాధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసినందుకుగాను క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపింది. కళాశాల స్వయం ప్రతిపత్తిని రద్దు చేయాల్సిందిగా యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరాలని సిఫార్సు చేసింది. ప్రస్తుత విద్యార్థులకు మినహాయింపు ఓయూ పరిధిలో మరెక్కడా హిందీ మీడియం కళాశాలలు లేనందున విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ప్రస్తుతం చదువు తున్న విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు మినహాయింపు ఇచ్చింది. వచ్చే విద్యాసంవత్స రం 2025-2026 నుంచి ఎలాంటి యూజీ అడ్మిషన్లు చేపట్టొద్దన్నారు. సాధారణంగా పీజీ తరగతులు నాన్ అటానమస్ స్టేటస్‌తో కొన సాగించుకోవచ్చని సూచించారు. తుది సెమిస్ట ర్ పరీక్షలను స్వయంగా యూనివర్శిటీ నిర్వ హించనుంది. స్టాండింగ్ కమిటీ సిఫార్సుల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు యూనివర్శిటీ ప్రకటించింది. ఓయూ వీసీ ప్రొ.కుమార్ మొలుగరం మాట్లాడుతూ.. అనుబంధ, స్వయం ప్రతిపత్తి కలిగిన విద్యాసంస్థలు యూనివర్శిటీ, యూజీసీ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని తెలిపారు. విద్యా ప్రమాణాలు, పారదర్శకత, నిబంధనల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

30న మహబూబ్‌నగర్‌లో 'రైతు సదస్సు'

- అవగాహన కల్పించేలా మూడ్రోజులపాటు కార్యక్రమాలు : వ్యవసాయ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో జరుగనున్న రైతు సదస్సును జయప్రదం చేయాలని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులపై రైతులకు అవగాహన కల్గించేలా మూడ్రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. దీన్ని బహిరంగ సభగా కాకుండా రైతులకు ఉపయోగపడేలా ఉండాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖపై సీఎం సమీక్షించారు. ముఖ్యమంత్రితోపాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహబూబ్‌నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా... రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు.

యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీ ఇక్కడ స్టాళ్లలో ఉంచాలని సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు...అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడ్రోజుల పాటు మహబూబ్‌నగర్ రైతు సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. కొన్ని చోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదంటూ వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదికను అందించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



భూగర్భ సంపుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- ప్రయోగాత్మకంగా 12 చోట్ల నిర్మాణాలు : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిషోర్

నవతెలంగాణ–సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణంలో ఉన్న భూగర్భ సంపులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఆదేశించారు. హైదరాబాద్ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని రాజ్‌భవన్ రోడ్డులోని లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్ ప్రవేశ మార్గంలో భూగర్భ సంపు (రెయిన్ వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్) నిర్మాణ పనుల పురోగతిని శనివారం హెచ్ఎండీఏ, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో క్షేత్రస్థాయిలో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం సచివాలయం ఎదురుగా నిర్మిస్తున్న భూగర్భ సంపు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 10 నుంచి 40 లక్షల లీటర్ల సామర్థ్యంతో ప్రయోగాత్మకంగా 12 చోట్ల భూగర్భ సంపుల నిర్మాణాలు చేపట్టామని, వీటిలో 4 పూర్తి అయ్యాయని జీహెచ్ఎంసీ అధికారులు ముఖ్య కార్యదర్శికి వివరించారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. వర్షపు నీటిని ఒడిసి పట్టడంతోపాటు రోడ్లపై నీరు నిల్వకుండా చూడటం, ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్‌పెట్టేందుకే భూగర్భ సంపులను నిర్మిస్తున్నట్టు దానకిశోర్ తెలిపారు. భూగర్భ సంపులను త్వరితగతిన పూర్తిచేయాలని, ట్యాంక్‌బండ్ పరిసరాలను అందంగా ముస్తాబు చేయాలని అధికారులను ఆదేశించారు.

'ప్రజాపాలన' ప్రజా విజయోత్సవం' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ ప్రాంతాలను అనుసంధానం చేసే ప్రధాన మార్గాలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. వేడుకలను తిలకించేందుకు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన చోట కొత్తగా తారు వేయడం, మరమ్మతులు చేపట్టడం, మార్కింగ్, సంకేత సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి ప్రియాంక, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు ఉన్నారు.

పది మంది నకిలీ వైద్యుల గుట్టు రట్టు

- 20 క్లినిక్‌లపై తెలంగాణ వైద్యమండలి దాడులు
- చంపాపేట, కర్మన్‌ఘాట్, సైదాబాద్ ప్రాంతాల్లో తనిఖీలు
- ఎన్ఎంసీ యాక్ట్ 34, 54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్టు వెల్లడి



నవతెలంగాణ–సిటీబ్యూరో

పది మంది నకిలీ వైద్యుల గుట్టును తెలంగాణ వైద్య మండలి రట్టు చేసింది. హైదరాబాద్‌లోని చంపాపేట, సైదాబాద్, కర్మన్‌ఘాట్ ప్రాంతాల్లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో డాక్టర్ ఇమ్రాన్ అలీ, డాక్టర్ రాజీవ్‌తో కూడిన బృందం తనిఖీలు నిర్వహించింది. క్లినిక్‌లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ కలిపి 20 సెంటర్లలో తనిఖీ చేసి 10 మంది నకిలీ వైద్యులను పట్టుకున్నట్టు తెలంగాణ వైద్యమండలి ప్రకటించింది. ఈ పది మంది నకిలీ వైద్యులు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో నిబంధనలకు విరుద్ధంగా బెడ్స్ ఏర్పాటు చేయడంతోపాటు, సెలైన్స్ పెట్టడం, యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇంజెక్షన్స్ ఇస్తున్నట్టు గుర్తించారు.

తగు ఆధారాలు సేకరించి వీరిపై ఎన్ఎంసీ యాక్ట్ 34, 54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్టు వైద్య మండలి వైస్ చైర్మెన్ తెలిపారు. మహిళా ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ రాధా కుమారి గర్భిణులకు పరీక్షలు నిర్వహించడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా అల్లోపతి మందులు ఇస్తున్నట్టు తేలింది.

ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ వీరేష్ హైడోస్ యాంటి బయోటిక్, స్టెరాయిడ్స్‌తోపాటు ఇతర అల్లోపతి మందులు ఇస్తున్నట్టు గుర్తించామని, వీరిపై ఆయుష్ కౌన్సిల్‌కి ఫిర్యాదు చేయడంతోపాటు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్టు టీజీఎంసీ సభ్యులు డాక్టర్ ఇమ్రాన్ అలీ తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 350 ఎఫ్ఐఆర్‌లు నమోదు

నకిలీ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలపై ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 350 వరకు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశామని, కొన్ని చార్జ్‌షీట్‌లు కూడా ఫైల్ అయ్యి త్వరలోనే కోర్టుకు వెళ్లనున్నట్టు టీజీఎంసీ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. నకిలీ వైద్యుల వల్ల జరిగే నష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఇన్నేండ్లు వీరి వల్ల జరిగిన, జరగబోయే నష్టాలను కోర్టు ముందు డాక్యుమెంట్స్ ద్వారా ఆధారాలతో సమర్పించనున్నట్టు తెలిపారు. నకిలీ వైద్య వ్యవస్థ పూర్తి స్థాయిలో పోయేలా మరిన్ని చర్యలు తీసుకోను న్నట్టు చెప్పారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల నిరసన

- వేధిస్తున్న చీఫ్ వార్డెన్ ఘెరావ్



నవతెలంగాణ–మియాపూర్

రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కొద్ది కాలంగా విద్యార్థులను ఫైన్‌ల పేరుతో వేధిస్తున్న చీఫ్ వార్డెన్ సువర్ శశి రానాపై విద్యార్థులు ఒక్కసారిగా తిరగబడ్డారు. చాలా కాలంగా విద్యార్థుల హాస్టల్స్ తనిఖీల పేరుతో చీఫ్ వార్డెన్ వేధింపులకు గురి చేస్తున్నారు. దాంతో వార్డెన్ వ్యవహార శైలిపై విద్యార్థులు విసుగుచెందారు. ఈ విషయంపై ఇటీవల ఆందోళన కూడా చేశారు. శనివారం ఉదయం మళ్లీ తనిఖీల పేరుతో వార్డెన్ విద్యార్థుల హాస్టల్‌లోకి ప్రవేశించారు. దాంతో ఆగ్రహానికి గురైన విద్యార్థులు ఆయనను చుట్టుముట్టారు. చీఫ్ వార్డెన్ తమను వేధిస్తున్నారని, ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఘెరావ్ చేశారు. చేసేదేమీ లేక ఆయన వెనుతిరిగారు. అయినా విద్యార్థులు నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పడంతో శాంతించారు.

జైల్లో ఉన్న రైతుల కుటుంబాలు భయపడొద్దు

- మీ వెనుక కేసీఆర్ ఉన్నారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చర్లపల్లి జైలులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ – చర్లపల్లి



"మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డికి, చేయని తప్పునకు జైల్లో ఉన్న 30 మంది అమాయక రైతుల కుటుంబాలకు ఒకటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది" అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం చర్లపల్లి జైలులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేద, గిరిజన, బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి నరేందర్ రెడ్డి జైలు పాలయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరి కారణంగా, చేయని తప్పుకు జైల్లో నరేందర్ రెడ్డి శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేందర్‌రెడ్డిని కలిసినప్పుడు ఆయన ధైర్యంగా ఉన్నారని.. మహబూబాబాద్‌లో తాము చేపట్టనున్న ధర్నా బాగా చేయాలంటూ తమకు చెప్పారని తెలిపారు. తన గురించి కాకుండా 30 మంది అమాయక రైతులను విడిపించాలని చెప్పారని.. అందుకు ఆయనకు అభినందనలు అన్నారు. సంగారెడ్డి జైలు నుంచి చర్లపల్లి జైలు వరకు తప్పు చేయని అమాయకులు జైల్లో ఉన్నారని.. కొడంగల్ నుంచి కొండారెడ్డిపల్లె వరకు అరాచకాలు చేస్తున్న దుర్మార్గులు గద్దెనెక్కి కూర్చున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్‌లో అర్ధరాత్రి ఇండ్లపై పడి మహిళలు, పిల్లలపై అరాచకాలు చేస్తూ పేద రైతుల భూములు గుంజుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి సీఎం కోసం మొన్నటి ఎన్నికల్లో పనిచేశారని, కానీ ఆయనపై పగబట్టి ఆయన ఇంటికి అడ్డంగా గోడకట్టి తోవ లేకుండా చేశారని అన్నారు. ఆ క్షోభ, అవమానంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశుపాలుడి తప్పులను ఆనాడు లెక్కించినట్టు.. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు, రేవంత్ రెడ్డి పాపాలను ప్రజలు ఇప్పుడు లెక్కిస్తున్నారన్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరుతో దౌర్జన్యాలు, పేద, గిరిజన రైతుల కుటుంబాల మీద అర్ధరాత్రి బందిపోట్ల మాదిరిగా పోలీసులు దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. అమాయక రైతులను నాలుగు రోజులు జైల్లో పెట్టొచ్చు.. కానీ ఆయనకు మళ్లీ రాజకీయ జీవితం లేకుండా చేసే బాధ్యత మీ మీద ఉందని సూచించారు. ఆయన వెంట మాజీ మంత్రులు మహమ్మద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

తార్నాక ఘటనపై సమగ్ర రిపోర్టు అందించాలి

- బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

"తార్నాక రోడ్లపై ఇంటింటి దరఖాస్తులు" పేరిట ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ప్రచురితమైన అంశంపై బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ సమగ్ర రిపోర్టు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులాల కుటుంబ సర్వే దరఖాస్తులు రోడ్లపై పడడమేంటని ప్రశ్నించారు. వెంటనే కమిషన్‌కు నివేదిక అందించాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌లను ఆయన ఆదేశించారు.